తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 202 శనివారం 28 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

దేశానికి రోల్ మోడల్ కానున్న
తెలంగాణ భూ సర్వే

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఏడాదిన్నరలో రాష్ట్రవ్యాప్తంగా భూ సర్వే పూర్తి
- డిసెంబర్ నాటికి 2,300 గ్రామాల్లో సర్వే పూర్తి
- క్యూ ఆర్ కోడ్‌తో వాటర్‌ప్రూఫ్ ఉచితంగా పాస్‌బుక్‌లు
- సర్వే పూర్తయితే ప్రత్యేక ఖాతా నంబర్లు
- రెండు రంగుల్లో రెండు రకాల పాస్‌బుక్‌లు
- పాస్‌బుక్‌లపై ఫొటోలు ఉండవు



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 27 :

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలంగాణలోని అన్ని శాఖలపై కేంద్రం వివక్ష చూపిస్తోందని విమర్శించారు. కరువు బృందం వచ్చినా.. ఆశించిన స్థాయిలో తెలంగాణకు నిధులు వస్తాయని అనుకోలేమని అన్నారు. 13 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అడిగితే.. కేవలం 2 లక్షల ఇళ్లు మాత్రమే ఇచ్చారంటూ పెదవి విరిచారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ లెక్కలు, ధరణి సీఐడీ కేసు దాదాపు తుది దశకు వచ్చాయని తెలిపారు. సాంకేతిక అంశాలు – సరైన లెక్కలతో బీఆర్ఎస్ అక్రమాలను - మిగతా 2 లో



హైదరాబాద్ మార్కెట్లలో
కుళ్లిన చేపలు

- టీజీ సేఫ్ తనిఖీల్లో బయటపడిన వాస్తవాలు
- బేగంబజార్, రాంనగర్ మార్కెట్లలో భారీగా కుళ్లిపోయిన చేపలు స్వాధీనం
- రాంనగర్‌లో రెండు చేపల దుకాణాల మూసివేతకునోటీసులు
- ల్యాబ్‌కు శాంపిల్స్ పంపిన అధికారులు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 27 :

హైదరాబాద్ నగరంలోని పలు చేపల మార్కెట్లలో ఆహార భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై - మిగతా 2 లో

ఇంటిపన్ను కడితేనే
ఇందిరమ్మ బీమా!



- క్షేత్రస్థాయిలో అధికారుల షరతులు!
- ఇందిరమ్మ బీమాకు ఇంటి పన్ను మెలిక పెట్టిన కార్యదర్శులు
- పన్ను చెల్లిస్తేనే ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్న వైనం
- ఒకే పంచాయతీలో రూ.లక్ష వరకు పన్ను వసూలు
- క్షేత్రస్థాయిలో నిలదీసిన స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు
- బీమాకు పన్నుతో సంబంధం లేదని స్పష్టం చేసిన ఎంపీడీవో



డ్రగ్స్‌కు వ్యతిరేకంగా
ప్రతిజ్ఞ చేయించిన నాగార్జున

- కిషన్ రెడ్డి పాదయాత్రలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన నాగార్జున
- నషా ముక్త్ భారత్.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా కేంద్రం జాతీయ కార్యక్రమం
- మూడో రోజు యాత్రలో పాల్గొన్న అగ్రనటుడు నాగార్జున
- డ్రగ్స్ రహిత భారత్ కోసం ప్రతిజ్ఞ చేయించిన నాగార్జున
- యాత్రకు మద్దతు తెలిపిన పలుపురు సినీ ప్రముఖులు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 27 :

మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హైదరాబాద్‌లో చేపట్టిన పాదయాత్రకు సినీ ప్రముఖుల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' పేరుతో మూడు రోజులుగా జరుగుతున్న ఈ యాత్ర చివరి రోజైన శుక్రవారం, ప్రముఖ నటుడు నాగార్జున అక్కినేని పాల్గొన్నారు. - మిగతా 2 లో

డీలిమిటేషన్ బిల్లుకు
కేబినెట్ ఆమోదం



- లోక్‌సభ సీట్లను 50శాతం పెంచేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్!
- ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సేవాతీర్థ్‌లో జరిగిన కేబినెట్ సమావేశం పలు సవరణలకు ఆమోదం తెలిపింది
- పెంచిన లోక్‌సభ సీట్లసంఖ్య 25 ఏళ్లపాటు కొనసాగేలా సవరణకు ఆమోదించారు
- ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సేవాతీర్థ్‌లో కేబినెట్ సమావేశం

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 27 :

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న డీలిమిటేషన్ –మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏ రాష్ట్రానికీ ప్రాతినిధ్యం తగ్గకుండా రాజ్యాంగ చట్ట సవరణ బిల్లులో కీలక - మిగతా 2 లో



అమెరికాను ముంచెత్తిన వరదలు, మంచు తుపాను

- పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ
- థాంక్స్ గివింగ్ వేళ అమెరికాను వణికించిన భారీ తుపాను
- దాదాపు 10 లక్షల ఇళ్లలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- చరిత్రలో తొలిసారి న్యూయార్క్ మేసీస్ పరేడ్ వాయిదా
- న్యూజెర్సీ, న్యూయార్క్‌లలో ఎమర్జెన్సీ ప్రకటన
- న్యూజెర్సీ, న్యూయార్క్‌లలో ఎమర్జెన్సీ ప్రకటన

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 27 :

అమెరికాలో అత్యంత ఘనంగా జరుపుకునే 'థాంక్స్ గివింగ్' పండుగ వేళ ప్రకృతి తీవ్ర ప్రకోపం చూపించింది. భారీ వర్షాలు, పెనుగాలులు, ఆకస్మిక వరదలు, దట్టమైన మంచు తుపానులతో దేశంలోని పలు ప్రాంతాలు - మిగతా 2 లో

ఓటర్ల వివరాలు బయటపడేలా
ఈసీ వెబ్‌సైట్‌లో లోపం

- ఓటర్ పోర్టల్‌లో సెక్యూరిటీ లోపాన్ని సరిచేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- రాయిటర్స్ సమాచారంతో రంగంలోకి దిగిన ఈసీ ఐటీ విభాగం
- ఓటర్ల వ్యక్తిగత వివరాలు పత్రాల డేటా బహిర్గతం కాకుండా చర్యలు
- ఎన్నికల వేళ ఓటర్ డేటా భద్రతపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆందోళన
- పోర్టల్‌లో సమస్య అనుకోకుండా జరిగి ఉండొచ్చన్న మాజీ ఈసీ అశోక్ లవాసా



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 27 :

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తన అధికారిక ఓటర్ పోర్టల్‌లో తలెత్తిన సాంకేతిక భద్రతా లోపాన్ని గుర్తించి సరిదిద్దింది. ఓటర్ల వ్యక్తిగత వివరాలతో పాటు వారు అప్‌లోడ్ చేసిన గుర్తింపు పత్రాల వివరాలు బహిర్గతమయ్యే ప్రమాదం ఉందని గుర్తించిన వెంటనే కమిషన్ దిద్దుబాటు చర్యలు - మిగతా 2 లో



బంగాళాఖాతంలో
మరో అల్పపీడనం

- డిసెంబర్ 2న వాయుగుండంగా మారే అవకాశం
- ఉపరితల ఆవర్తనంతో మొదలవుతున్న వాతావరణ మార్పు
- నవంబర్ 30 నాటికి ఆగ్నేయ సముద్రంలో అల్పపీడనం
- డిసెంబర్ 2 నాటికి వాయుగుండంగా మారే సూచనలు
- తమిళనాడు, శ్రీలంక తీరాల వైపు కదిలే ఛాన్స్

తొలివార్త,అమరావతి, నవంబర్ 27 :

బంగాళాఖాతంలో మరో వాతావరణ మార్పు చోటుచేసుకోనుంది. సముద్రంలో కొత్తగా అల్పపీడనం పుంజుకునే సూచనలు కనిపిస్తున్నట్లు ఏపీ విపత్తుల - మిగతా 2 లో

పరిశ్రమలు, అమరావతి పనులకు ఊతం



- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన ఏపీ కేబినెట్ వర్చువల్ భేటీ
- రాష్ట్రంలో సుమారు రూ.36 వేల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులకు ఆమోదం
- అమరావతి సమీకృత సచివాలయం నిర్మాణ వ్యయం రూ.6,641 కోట్లకు పెంపు
- కడప జిల్లా మైలవరంలో సోలార్ ప్రాజెక్టు కోసం 1,127 ఎకరాల కేటాయింపు
- అనంతపురం, రైల్వేకోడూరు ప్రాంతాల్లో వేలాది ఎకరాల భూ సమస్యల పరిష్కారం

తొలివార్త,అమరావతి, నవంబర్ 27 :

అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ముగిసింది. వర్చువల్ విధానంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో పలు - మిగతా 2 లో

'డీలిమిటేషన్ ఆంధ్రప్రదేశ్‌కి మంచి అవకాశం'

- మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మంత్రులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు
- లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంచే ప్రతిపాదన ప్రయోజనకరం
- దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి
- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో చర్చించేందుకే ఢిల్లీ పర్యటన
- పన్నుల వసూళ్లకు ఏఐ సాఫ్ట్‌వేర్ వినియోగం
- లీడర్‌షిప్, టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి



తొలివార్త,అమరావతి, నవంబర్ 27 :

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు సంబంధించి కేంద్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన దిల్లీ పర్యటనపై మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో ప్రస్తావించారు. మంత్రివర్గ అజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత ఎన్డీఏ పెద్దల ఆహ్వానం మేరకు దిల్లీ వెళ్తున్నట్లు సహచర మంత్రులకు తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు సంబంధించి కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ఈ అంశాలపై ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో కలిసి చర్చించేందుకే దిల్లీ పర్యటనకు వెళ్తున్నట్లు సీఎం మంత్రులకు వెల్లడించారు.నియోజకవర్గాల పునర్విభజన ఆంధ్రప్రదేశ్‌కు మంచి అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల వద్ద స్పష్టం చేశారు. ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభిప్రాయపడ్డారు. అందుకే దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచే ప్రతిపాదన అన్ని రాష్ట్రాలకు ప్రయోజనకరమని మంత్రివర్గంలో వివరించారు. దిల్లీ రావాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఫోన్ చేశారని, పవన్ కల్యాణ్‌ను కూడా ఆహ్వానించారని తెలిపారు. ఈ నెల 29 నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీలంతా తప్పనిసరిగా దిల్లీలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.మరోవైపు అమరావతిపై గొడ్డలి పార్టీ అదే పనిగా విషప్రచారం - మిగతా 2 లో

సంపాదకీయం

పరీక్షహాల్లో 'ఏఐ' భూతం



దక్షిణకొరియా విద్యామంత్రి రాజీనామా మనకు పెద్ద విషయం కాకపోవచ్చును కానీ, అందుకు దారితీసిన పరిణామాలు, కారణాలు ముఖ్యమైనవి. చోయ్ క్యోంజిన్ రాజీనామా ఈ కృత్రిమమేధ యుగంలో చదువు, పరీక్షల విషయంలో దేశాలన్నీ ఎదుర్కొంటున్న ఒక పెను సమస్యకు నిదర్శనం. ఆ దేశపు జాతీయ కళాశాలల ప్రవేశపరీక్ష 'సునెంగ్'కు అత్యంత కఠినమైనదని పేరు. ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా, అమిత జాగ్రత్తల మధ్య నిర్వహిస్తూంటుంది. అయితే, ఈ ఏడాది దాని నిర్వహణలో తలెత్తిన గందరగోళంతో విద్యామంత్రి రాజీనామా చేయకతప్పలేదు. టెక్నాలజీ వేగాన్ని అందుకోవడంలోనూ, ఏఐ ఉచ్చునుంచి తప్పించుకోవడంలోనూ ప్రభుత్వాలు వెనకబడు తున్నాయ నడానికి ఈ పరీక్ష ఒక ఉదాహరణ.ఈ పరీక్షకు నాలుగురోజుల ముందు ఒక విద్యార్థి చేసిన ప్రకటన ఆ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. జాతీయస్థాయి టాక్స్ ఎకౌంటింగ్ పరీక్షలో అతడు 160కు 159మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. ఆ స్కోరు మీద తోటి విద్యార్థులకు అభ్యంతరాలు, అనుమానాలు ఉన్నాయి కూడా. ఆ తరువాత స్వయంగా అతనే ఒక యూట్యూబ్ వీడియో ద్వారా తన మార్కుల రహస్యాన్ని కక్కేశాడు. షర్టులో అమర్చిన ఒక సూక్ష్మస్థాయి కెమెరాతో ప్రశ్న పత్రాన్ని ఫోటో తీసి, జనరేటివ్ ఏఐ సహాయంతో సమాధానాలు రాబట్టానని అతడు అంగీకరించడం కలకలం రేపింది. పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం కావడంమీద ప్రజలనుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దాదాపు ఐదున్నర లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే 'సునెంగ్' పరీక్షకు కాస్తముందు ఈ గతపరీక్ష రహస్యం బయటపడటం ప్రభుత్వానికి మరో పరీక్ష. తొమ్మిదిగంటలపాటు జరిగే సునెంగ్‌ను ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికీ, ఆ తరువాత అధికవేతన ఉద్యోగాలూ చక్కని వివాహ అవకాశాలకూ రహదారి అని కొరియన్లు భావిస్తారు. పరీక్షరోజున ఉద్యోగులను ఇంటినుంచి పనిచేయమంటూ ప్రభుత్వం ట్రాఫిక్ రద్దీ లేకుండా చూసుకుంటుంది. విద్యార్థులు ఇంగ్లిష్ లిజనింగ్ పరీక్షను ఎదుర్కొంటున్న సమయంలో విమానాల రాకపోకలు కూడా నిలిచిపోతాయట. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రభుత్వం ఈ ఏఐ చీటింగ్ ఉదంతం నేపథ్యంలో, సునెంగ్ పరీక్ష విషయంలో మరిన్ని కఠిన నిబంధనలు అమలుచేసింది. పరీక్షార్థుల చొక్కా గుండీలమీద స్టిక్కర్లు అంటించడం నుంచి కళ్ళజోళ్ళతో సహా ప్రతీదానినీ స్కాన్ చేయడం వరకూ అన్నీ జరిగాయి. అయినా, ఏమాత్రం పొరపాటు జరగకూడదన్న పట్టుదలతో ఉన్న ప్రభుత్వం మరో అడుగుముందుకు వేసి, దేశవ్యాప్తంగా అన్ని మొబైల్‌ఫోన్లకు ఆ పరీక్షా సమయంలో మూడుసార్లు, వేర్వేరు వేళల్లో ఎమర్జెన్సీ ఎలర్ట్‌లు పంపింది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, యుద్ధహెచ్చరికలు చేయడానికి అత్యంత అరుదైన సందర్భాల్లోనే దీనిని వాడతారు. ఏ స్థితిలో ఉన్నప్పటికీ ఫోన్లు పెద్దశబ్దంతో మోగి వాటితో అనుసంధానించిన ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించడం లక్ష్యంగా ఈ ఎమర్జెన్సీ అలర్ట్‌ను సునెంగ్ పరీక్షలో తొలిసారిగా వాడి ఏఐతో కాపీకొడుతున్న వందకు పైగా విద్యార్థులను పట్టుకున్నారట. అయినప్పటికీ, పరీక్షల్లో ఏఐ మోసాలను పూర్తిగా నిరోధించగలనన్న నమ్మకం తనకు ఏమాత్రం మిగల్లేదని పార్లమెంటరీ కమిటీముందు మనసు విప్పిచెప్పి సదరు విద్యామంత్రి రాజీనామా చేశారు.మైక్రో కెమెరాలు, ఇయర్‌పీస్‌లు రానురాను కంటికి కనిపించనంత చిన్నవైపోతున్నాయి. ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్ ఏ పని అయినా చేయగలుగుతున్నాయి. అతివేగంగా మారిపోతున్న ఆధునిక పరికరాలూ సాంకేతికతల వల్ల, కాపీయింగ్‌ను అరికట్టడం ప్రభుత్వాలకు ఉన్న వ్యవస్థలు, సిబ్బందితో సాధ్యం కావడం లేదు. కఠిననిబంధనల పేరిట అవి చేపడుతున్న చర్యలు మరోపక్క నిజాయితీగా పరీక్షలు రాస్తున్న విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీస్తూ వారికి శిక్షగా పరిణమిస్తున్నాయి. ఇటీవల అమెరికా, ఫ్రాన్స్, చైనా, బ్రిటన్ ఇత్యాది చాలాదేశాల్లోనూ పరీక్షల్లో కృత్రిమమేధ దుర్వినియోగానికి సంబంధించిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. కోటిమంది విద్యార్థులు రాసే చైనా జాతీయస్థాయి ప్రవేశపరీక్ష 'గావోకావో' కూడా ఏఐ వాడకంనుంచి తప్పించుకోవడానికి తంటాలుపడుతోంది. పరీక్షల నిర్వహణలో ఏఐ ఆధారిత మోసాలను అరికట్టడం ప్రభుత్వాలకు విషమపరీక్షగా పరిణమిస్తున్న కాలం ఇది. నిఘా పెంచడం కంటే, పరీక్షావిధానాలు ఏఐకు అందనిరీతిలోకి మారితే తప్ప సమస్యకు పరిష్కారం ఉండదు.

పరిశ్రమలు, అమరావతి పనులకు ఊతం



మొదటిపేజీ తరువాయి - కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి, రాజధాని అమరావతి పనులు, విద్యుత్ రంగాభివృద్ధి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంబంధించి దాదాపు 30 అంశాలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

కేబినెట్ ఆమోదించిన నిర్ణయాల పూర్తి వివరాలు:

పారిశ్రామిక రంగం-పెట్టుబడులు:

ఏపీ ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లు-2026: పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే జాప్యాన్ని నివారించేందుకు నూతన బిల్లుకు ఆమోదం.

రూ.36 వేల కోట్ల పెట్టుబడులు: సీఐఐ భాగస్వామ్య సదస్సుల ద్వారా వచ్చిన 6 దిగ్గజ కంపెనీల ప్రతిపాదనలకు పచ్చజెండా. దీని ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

కియా రెండో ప్లాంట్: శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ వద్ద రూ.19,000 కోట్ల పెట్టుబడితో కియా రెండో ఆటోమొబైల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు అనుమతి.

అదానీ టైటానియం కాంప్లెక్స్: శ్రీకాకుళం జిల్లాలో రూ.13,667 కోట్ల వ్యయంతో అదానీ ఇంటిగ్రేటెడ్ టైటానియం కాంప్లెక్స్ స్థాపనకు ఆమోదం.

సెయింట్-గోబైన్ ఫ్లోట్ గ్లాస్: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ.1,800 కోట్లతో ఫ్లోట్ గ్లాస్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ క్లియరెన్స్.

అమరావతి రాజధాని పనులు

ప్రధాన భవనాల నిర్మాణం: అమరావతిలో హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ నిర్మాణ పనులకు సంబంధించి నిధుల కేటాయింపు.

సచివాలయ వ్యయం పెంపు: సమీకృత సచివాలయం, విభాగాధిపతుల (ఎశీణ) కార్యాలయాల నిర్మాణ వ్యయాన్ని రూ.4,688 కోట్ల నుంచి రూ.6,641 కోట్లకు సవరిస్తూ నిర్ణయం.

గ్రామాల అభివృద్ధి: రాజధాని పరిధిలోని స్థానిక గ్రామాల మౌలిక వసతుల పనుల కోసం రూ.1,215 కోట్లు మంజూరు.

అమరావతి సంగమం: శాఖమూరు వద్ద పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.626 కోట్లు ఖరారు.

గ్రీన్ వర్క్స్: రాజధాని పరిధిలో గ్రీన్ వర్క్స్ ప్యాకేజీ-2 పనుల కోసం రూ.180.68 కోట్లకు పరిపాలనా అనుమతులు.

విద్యుత్, పునరుత్పాదక ఇంధనం

ఏపీజెన్‌కో - కోల్ ఇండియా జేవీ: రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు కోల్ ఇండియాతో కలిసి ఏపీజెన్‌కో సంయుక్త భాగస్వామ్యం (జీఎ) ఏర్పాటుకు అనుమతి.

మైలవరం సోలార్ ప్లాంట్: వైఎస్సార్ కడప జిల్లా మైలవరంలో 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు కోసం 1,127 ఎకరాల భూమి కేటాయింపు.

పవన విద్యుత్ ప్రాజెక్టు: నంద్యాల జిల్లాలో 210 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు బదిలీ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం.

బయోగ్యాస్ ప్లాంట్: ప్రకాశం జిల్లాలో రోజుకు 12 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం.

రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం

నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు: అనంతపురం జిల్లాలో 9,917 ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనివల్ల 4,352 మంది రైతులకు (పట్టాదారులకు) ఊరట లభించింది.

వెట్‌ల్యాండ్ రికార్డుల సవరణ: రైల్వేకోదూరు పరిధిలోని 10,192 ఎకరాల భూములకు సంబంధించిన వెట్‌ల్యాండ్ రికార్డుల తప్పులను సరిదిద్దేందుకు అనుమతి.

హక్కులపై స్పష్టత: భూ వివాదాలను పరిష్కరించే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ, అసైన్డ్, వివాదాస్పద భూములపై ఎవరికీ కొత్తగా ఎలాంటి హక్కులు కల్పించకూడదని కేబినెట్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

రాష్ట్రానికి భారీ పరిశ్రమలను రప్పించడంతో పాటు, రాజధాని పనులను పరుగులు పెట్టించేలా, సామాన్యుల భూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేలా మంత్రివర్గం సమగ్రమైన కార్యాచరణను ఖరారు చేసింది.

డీలిమిటేషన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి - సవరణలు చేసింది. అన్ని రాష్ట్రాల్లోనూ 50శాతం సీట్లు పెంచి ఆ సంఖ్య 2051వరకు కొనసాగేలా ప్రతిపాదించిన సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మధ్యాహ్నం ఒంటిగంటకు సేవాతీర్థ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన అత్యవసర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ప్రతి రాష్ట్రానికి ఉన్న సీట్ల నిష్పత్తి మారకుండా పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. ఈ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రస్తుతమున్న 543 లోక్‌సభ సీట్ల సంఖ్య గరిష్టంగా 850కి పెరగనుంది. దీనివల్ల 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం అవుతుందని అధికారపక్షం చెబుతోంది.రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గాలంటే లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 361 ఓట్ల అవసరం ఉంటుంది. ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో తగినంత సంఖ్యాబలం లేక ఈ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. ఈ బిల్లు గట్టెక్కాలంటే విపక్ష పార్టీల మద్దతు తప్పనిసరి కావటంతో కేంద్రం సవరణలు చేసింది. ఈ నంబర్ గేమ్‌లో 22మంది ఎంపీలున్న డీఎంకే, 8మంది ఎంపీలున్న ఎన్సీపీ-శరద్ పవార్ వర్గం కీలకంగా మారనున్నాయి.ఈనెల 30నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈనెల 30న లోక్‌సభ, డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌ను కోరినట్లు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. డిసెంబర్ 3న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ముగియనున్నట్లు ఆయన చెప్పారు.కాగా రానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వం "చాలా ముఖ్యమైన బిల్లుల"పై చర్చించేందుకు సభ్యులందరూ సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం కోరారు. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే నిర్దిష్ట బిల్లుల వివరాలను తర్వాత అందిస్తారని అన్నారు. ప్రస్తుతానికి, చాలా ముఖ్యమైన అంశాన్ని ముందుకు తీసుకువస్తున్నామని, పార్లమెంటు సభ్యులందరూ నిర్మాణాత్మకంగా పాల్గొనాలని తెలియజేశారు. ప్రపంచం గమనిస్తోందని, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఈ పార్లమెంటరీ సమావేశాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం మన కర్తవ్యమని ఆయన అన్నారు."సభ పనితీరుకు ఆటంకం కలిగించే వ్యాఖ్యలు ఎవరూ చేయకూడదని నేను ఇప్పటికే అప్పీల్ చేశాను. పార్లమెంటు వర్షాకాల, శీతాకాల, బడ్జెట్ సమావేశాలు వంటి వివిధ సమావేశాలకు సమావేశమవుతుంది. అవసరమైనప్పుడు ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహిస్తారు. పార్లమెంటులో సభ్యులు తమ అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయడానికి స్వేచ్ఛ ఉంది. కానీ సభ సమర్థవంతంగా పనిచేసేలా చూడటం ప్రతిఒక్కరి సమష్టి బాధ్యత" అని రిజిజు అన్నారు.

ఓటర్ల వివరాలు బయటపడేలా

మొదటిపేజీ తరువాయి - చేపట్టింది. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించారు.రాయిటర్స్ కథనం ప్రకారం.. 2025 జూన్‌లో ఎన్నికల సంఘం ఓటర్ పోర్టల్‌లో 'కాల్-బుకింగ్' అనే సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌లోకి లాగిన్ అయిన ఓటర్లు సంబంధిత ఎన్నికల అధికారి నుంచి కాల్‌బ్యాక్ కోరేందుకు ఈ సదుపాయం కల్పించారు. అయితే, బ్రౌజర్‌లోని డెవలపర్ టూల్స్ నెట్‌వర్క్ ట్యాబ్‌ను పరిశీలించినప్పుడు తెరవెనుక ఉన్న అత్యంత కీలకమైన డేటా బయటపడుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఓటర్ రిజిస్ట్రేషన్ లేదా వివరాల మార్పు కోసం సమర్పించిన ఫారాల రిఫరెన్స్ నంబర్లతో పాటు, సాధారణ వెబ్‌పేజీలో కనిపించని ఓటర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలు, పుట్టిన తేదీలు, చిరునామాలు, వారు అప్‌లోడ్ చేసిన పాస్‌పోర్ట్ తదితర గుర్తింపు పత్రాల ఫైల్ పాత్‌లు కూడా కనిపిస్తున్నట్లు బయటపడింది.ఈ భద్రతా లోపాన్ని సైబర్ పరిశోధకులు కరణ్ సైనీ, ఎహ్రాజ్ అహ్మద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించారు. సర్వర్ కేవలం వినియోగదారుడి లాగిన్ స్థితిని మాత్రమే తనిఖీ చేస్తోందని, రికార్డులను చూసే ప్రాప్యత హక్కులను (యాక్సెస్ రైట్స్) సరిగ్గా ధ్రువీకరించడం లేదని వారు స్పష్టం చేశారు. రిఫరెన్స్ నంబర్లు సులభంగా ఊహించే క్రమంలో ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఓటర్ల సమాచారాన్ని స్వయంచాలకంగా సేకరించే ముప్పు ఉందని హెచ్చరించారు. పరీక్షల సమయంలో ఒక రాయిటర్స్ ప్రతినిధి సైతం తన సొంత గుర్తింపు పత్రాన్ని సులభంగా డౌన్‌లోడ్ చేసుకోగలిగారు.నెల రోజుల పాటు నిర్వహించిన పరిశోధన అనంతరం, 2026 అక్టోబర్ 26న రాయిటర్స్ ఈ విషయాన్ని మొదటగా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై స్పందన కోరుతూ పలుమార్లు సంప్రదించగా, నవంబర్ 26న ఈసీ ప్రతినిధి స్పందిస్తూ.. సమస్యను పరిష్కరించేందుకు ఐటీ విభాగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం కొద్ది గంటల్లోనే సున్నితమైన వ్యక్తిగత వివరాలు, డాక్యుమెంట్ ఫైల్ పాత్‌లు పోర్టల్‌లో కనిపించకుండా ఎన్నికల సంఘం చర్యలు పూర్తి చేసింది. ఈ మార్పులను రాయిటర్స్‌తో పాటు భద్రతా పరిశోధకులు కూడా ధ్రువీకరించారు.అయితే, ఈ లోపం ఎంతకాలంగా కొనసాగుతోంది? ఎంతమంది ఓటర్ల వివరాలు బహిర్గతమయ్యాయి? ఎవరైనా దుర్వినియోగం చేశారా? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఓటర్ల జాబితాల సవరణపై రాజకీయ చర్చ సాగుతున్న సమయంలో ఈ వ్యవహారం వెలుగుచూడటం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఈ అంశంపై స్పందిస్తూ.. ఇది తీవ్ర ఆందోళనకరమని, ఓటర్ల ప్రొఫైలింగ్ లేదా వారిని ప్రభావితం చేసే ప్రమాదముందని పేర్కొన్నారు. మరోవైపు, మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లవాసా రాయిటర్స్‌తో మాట్లాడుతూ, పోర్టల్‌లో డేటా కనిపించడం అనుకోకుండా జరిగిన పొరపాటుగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

'డీలిమిటేషన్ ఆంధ్రప్రదేశ్‌కి మంచి అవకాశం'

మొదటిపేజీ తరువాయి - చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీకి ఫిర్యాదులు చేస్తూ రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తోందని విమర్శించారు. రైతుల త్యాగాలను కూడా ఎగతాళి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి కోసం రైతులు చేసిన పోరాటానికి గుర్తుగా స్మారక నిర్మాణం చేపట్టాలని లోకేశ్ సూచించగా సీఎం అంగీకరించారు. డిసెంబరు 1న హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రులకు తెలిపారు. దీని అమలుకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసి, సీఈవోను నియమిస్తున్నట్లు వెల్లడించారు.విశాఖ రుషికొండ ప్యాలెస్‌ను పర్యాటక రంగానికి వినియోగించాలని కేబినెట్ సబ్‌కమిటీ సూచించింది. గత ప్రభుత్వ దుబారా ప్రజలకు తెలియాలంటే ప్యాలెస్‌ను సందర్శనకు అందుబాటులో ఉంచాలని పవన్ కల్యాణ్ సూచించారు. దీనిపై వెంటనే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పెట్టుబడుల రక్షణ చట్టాన్ని జనవరి నాటికి ఆమోదించి, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రారంభం, పూర్తికి స్పష్టమైన క్యాలెండర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఒప్పందాలకే పరిమితం కాకుండా పరిశ్రమల నిర్మాణం, ప్రారంభం వరకు నిర్దిష్ట కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు.ఆర్థిక శాఖలో పన్నుల వసూళ్ల కోసం ఏఐ సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా సేవల రూపంలో అందించే స్థాయికి ఎదగాలని చంద్రబాబు సూచించారు. లీడర్‌షిప్, టెక్నాలజీ, నాలెడ్జ్ ఈ 3 అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. వీటి ద్వారా అధికారులు, ఉద్యోగుల సామర్థ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. పరిపాలనలో సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి - నిర్వహణ సంస్థ హెచ్చరించింది. దక్షిణ అండమాన్ పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనమే దీనికి కారణంగా నిలవనుంది.ఈ ఆవర్తన ప్రభావం వల్ల నవంబర్ 30 నాటికి అండమాన్, ఆగ్నేయ బంగాళాఖాతం పరిధిలో అల్పపీడనం రూపుదిద్దుకోనుంది. ఆ తర్వాత ఇది క్రమంగా మరింత శక్తిని పుంజుకోనుంది. డిసెంబర్ 2 నాటికి ఇది వాయుగుండంగా రూపాంతరం చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశముంది. తమిళనాడు లేదా శ్రీలంక తీరాల వైపు ఇది వెళ్లొచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే తీరం దాటకముందే సముద్రంలోనే ఇది శక్తిని కోల్పోయి బలహీనపడే సంకేతాలు కూడా ఉన్నాయని వాతావరణ విశ్లేషణల ద్వారా స్పష్టమవుతోంది.

దేశానికి రోల్ మోడల్ కానున్న తెలంగాణ భూ సర్వే

మొదటిపేజీ తరువాయి - బయటపెడతామని స్పష్టం చేశారు.తెలంగాణలో భూ సర్వే వేగంగా జరుగుతుందని.. ప్రతీ జిల్లాలో ఇది జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భూ సర్వే పూర్తి అయితే.. సాధాఖైనమా సమస్యలు ఉండవని వివరించారు. భూ సర్వే పూర్తయితే ఫారెస్ట్ నుంచి 26 లక్షల భూమికి క్లియర్ టైటిల్ ఇవ్వబోతున్నామని ప్రకటించారు. భూ సర్వే పూర్తయితే సర్వే నంబర్ కాకుండా స్పెషల్ ఖాతా నంబర్ ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. భూ సర్వే పూర్తయ్యాక భూమి తక్కువ ఉన్న అర్హులకు ఫైనల్ స్టేజ్‌లో సెట్ చేస్తామని అన్నారు.వచ్చే మంగళవారం నుంచి మూడు రోజులు ప్రతి జిల్లా చొప్పున సమీక్ష చేయనున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. వాటర్ ప్రూఫ్ పాస్ బుక్‌లను ఉచితంగా క్యూ ఆర్ కోడ్‌తో ఉన్నవి ఇవ్వబోతున్నామని ప్రకటించారు.క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ భూముల వివరాలు విత్ మ్యాపింగ్ ఉంటుందని తెలిపారు. ఈ డిసెంబర్ నాటికి 23 వందల గ్రామాలు పూర్తి కాబోతున్నాయని.. ఏడాదిన్నరలో రాష్ట్రంలో భూ సర్వే పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటారని.. గోల్ మాత్రం తామే కొడతామని అన్నారు.తెలంగాణ భూ సర్వే. దేశానికి రోల్ మోడల్ కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో గ్రామాల్లోకి వెళ్తానని - రాత్రుళ్లు అక్కడే ఉంటానని.. ప్రజల సమస్యలు వింటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెండు పాస్ బుక్‌లు ఇస్తామని.. ఒకటి రెగ్యులర్.. మరొకటి వ్యవసాయానికి సంబంధించిందని పేర్కొన్నారు. రెండు రంగుల్లో ఈ పాస్ బుక్‌లు ఉంటాయని.. అయితే వాటిపై ఫొటోలు మాత్రం ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన నాగార్జున

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.అంబర్‌పేట్‌లో ప్రారంభమైన ఈ పాదయాత్ర ముగింపు రోజున అమీర్‌పేట వద్ద నాగార్జున జత కలిశారు. ఆయనతో పాటు నటుడు సాయికుమార్, దర్శకుడు బోయపాటి శ్రీను, హాస్యనటుడు శివారెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన 'నషా ముక్త్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఈ యాత్ర జరగడం అభినందనీ యమన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. "వ్యక్తిగతంగా నేను డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, నా కుటుంబాన్ని, స్నేహితులను, చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తాను" అని నాగార్జున ప్రతిజ్ఞ చేయించారు. నటుడు సాయికుమార్ 'నషా ముక్త్ భారత్ - మేం చేసి తీరుతాం' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో అత్యవసర కేబినెట్ సమావేశం ఉన్నప్పటికీ, పాదయాత్రను కొనసాగించాలని ప్రధానమంత్రి తనకు సూచించారని తెలిపారు. ప్రజల నుంచి యాత్రకు అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగే ముగింపు కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ హాజరవుతారని వెల్లడించారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ వంటి ప్రముఖులు కూడా పాల్గొని తమ మద్దతు తెలిపారు. యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రక్షించడానికి సామూహిక బాధ్యతతో పనిచేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

అమెరికాను ముంచెత్తిన వరదలు, మంచు తుపాను

మొదటిపేజీ తరువాయి - అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా అమెరికా తూర్పు తీర రాష్ట్రాలపై తుపాను ప్రభావం తీవ్రంగా పడింది. ఈ విపత్తు కారణంగా దాదాపు 10 లక్షల ఇళ్లు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల అమెరికావ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభించింది. 2,200 కంటే ఎక్కువ విమాన సర్వీసులు ఆలస్యంగా నడవగా, 400కి పైగా విమా నాలు పూర్తిగా రద్దయ్యాయి. రోడ్లు, రైలు మార్గాలు సైతం వరద నీటిలో మునిగిపోయాయి.న్యూయార్క్ నగరంలో ఏటా అట్టహాసంగా నిర్వహించే ప్రపంచ ప్రఖ్యాత 'మేసీస్ థాంక్స్ గివింగ్ డే పరేడ్' చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాయిదా పడింది. వీధుల్లో తిరిగే భారీ బెలూన్లకు బలమైన గాలుల వల్ల ప్రమాదం పొంచి ఉండటంతో అధికారులు ఈ పరేడ్‌ను శనివారానికి వాయిదా వేశారు. ఈ వార్షిక వేడుక ఇలా వాయిదా పడటం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.మరోవైపు వరదల తీవ్రత దృష్ట్యా న్యూజెర్సీ, న్యూయార్క్‌లలోని పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ విధించారు. న్యూజెర్సీ లోని అవలోన్, ఓషన్ సిటీలలో పరిస్థితి అత్యంత దారుణంగా మా రింది. రోడ్లు జలమయం కావడంతో కార్లలో చిక్కుకుపోయిన అనేకమ ందిని సహాయక బృందాలు రక్

శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ





చౌటుప్పల్,నవంబర్ 27 (తొలివార్త): శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శుక్రవారం అయ్యప్ప భక్తులకు ములుగు లలిత-స్వర్గీయ మల్లికార్జున రావు కుమారుడు ఎం.ఎస్.వి ప్రసాద్ గురుస్వామి మరియు గుర్రం వెంకటేశం-విమల దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత సంవత్సరం కూడా అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేశామని,ఈ సంవత్సరం మళ్లీ అయ్యప్ప భక్తులకు అన్న వితరణ నిర్వహించడం ఎంతో ఆత్మతృప్తి,సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ చేసే శక్తిని,భక్తిని స్వామి ప్రసాదించాలని దేవాలయంలో కోరుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,మాజీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్ గురుస్వామి,ఉప్పల ఆంజనేయులు గురుస్వామి,కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి,మాజీ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,తాడూరు పరమేష్ గురుస్వామి,పెద్దగోని రమేష్ గౌడ్ గురుస్వామి,బొడిగె బాలకృష్ణ స్వామి,బోరం రాజశేఖర్ రెడ్డి గురుస్వామి,సుక్క సుదర్శన్ గురుస్వామి,బాలగోని మల్లేష్ గురుస్వామి,ఉష్కాగుల నాగరాజు స్వామి,పాలమాకుల అశోక్ గురుస్వామి,బుర్ర శివకుమార్ స్వామి,పల్లెకాడు దర్శన్ స్వామి,బాలగోని రాము స్వామి,బాలగోని లక్ష్మణ స్వామి,బొడ్డు రాజేందర్ రెడ్డి,సామ్రాట్ స్వామి,చిన్ని కృష్ణ స్వామి,ఇమ్మడి ఈశ్వర్ స్వామి,ఓర్సు రాజ స్వామి,విక్రమ్ కన్నె స్వామి,బోరెం శేఖర్ రెడ్డి స్వామి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల ఆశీర్వాదంతోనే సర్పంచిగా విజయం సాధించా

సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్





చౌటుప్పల్,నవంబర్ 27 (తొలివార్త): అయ్యప్ప దీవెనలతో తాను సర్పంచ్‌గా విజయం సాధించానని,ఆ స్వామి అయ్యప్ప,వారి భక్తుల రుణం తీర్చుకునే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని దండు మల్కాపురం సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు.చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్,వారి కుటుంబ సభ్యుల సహకారంతో నూతనంగా నిర్మించిన సన్నిధానమును వారి సతీమణి స్వప్నతో కలిసి ప్రారంభించారు.అనంతరం విఘ్నేశ్వరుడికి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ..ఎన్నికల్లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న తాను అయ్యప్ప దీవెనతో సర్పంచ్‌గా అఖండ విజయం సాధించానని చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద మంది అయ్యప్ప భక్తులు పూజలు చేసే విధంగా తమ కుటుంబ సభ్యుల సహకారంతో సన్నిధానం నిర్మించామని పేర్కొన్నారు.సన్నిధానంను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.దండు మల్కాపురం గ్రామం ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లాలని ఆకాంక్షించారు.అయ్యప్ప దీవెనలతో దండు మల్కాపురంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.మాల ధరించినప్పుడు భక్తులు ఎంత నిష్టగా ఉంటారో మాల తీసిన తర్వాత కూడా అంతే నిష్టగా ఉన్నప్పుడే అయ్యప్ప మాలకు సార్థకత చేకూరుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఊదరి మహేందర్ గురుస్వామి,చామట్ల పరమేష్,ముదిగొండ వెంకటేష్,ఎడ్ల నరేష్,మహంకాళి రాజేష్ ఖన్నా,ప్రసాద్, శ్రీకాంత్, లింగస్వామి, గురువయ్య, హనుమంతు,నరేష్,దౌడీ విష్ణు,పెరుమళ్ళ సిద్ధార్థ్,గుర్రం హర్షిత్,అధిక సంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు.

వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని
కాబోయే వధూవరులను ఆశీర్వదించిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



నవంబర్ 27 (తొలివార్త) : భద్రాచలం పట్టణంలోని యూబీ రోడ్డులో ఉన్న ఆర్యవైశ్య సత్రం నందు అచంటా సీతారాములు దంపతుల కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై, కాబోయే వధూవరులకు అక్షింతలు,వేసి ,ఆశీర్వదించారు. నూతన,జీవితంలోకి, అడుగుపెట్టబోతున్న వధూవరులకు శుభాకాంక్షలు,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రత్నం రామ కాంతు వెంకట్ రెడ్డి తిరుపతిరావు,సత్యనారాయణ భాను విజయ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీబీ - జీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన...

మండల ఎంపీడీవో శ్రీకాంత్ సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ సురేష్



మణుగూరు నవంబర్ 27 (తొలివార్త) : సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో వీబీ –జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి హామీ) పథకం కింద ఫారం పాండ్,(పంట పొలాల్లో ఇంకుడు గుంత) పనుల శుక్రవారం పరిశీలించిన... మణుగూరు మండల ఎంపీడీవో ఎం శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రాష్ట్ర ప్రభుత్వం ఎలి నీనో ప్రభావం వల్ల గ్రామాలలో ఉపాధి పెంచటానికి వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా వ్యవసాయ మరియు ఇతర కూలీలకు ఉపాధిని కల్పించడం జరుగుతుందని, దానిలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించడం అయినదని అన్నారు. అలాగే పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని తెలియజేసినారు.సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఉపాధి జాబ్ కార్డు ఉన్నవారు వీబీ జీ రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఉపాధి కార్డు లేనివారు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి నూతన ఉపాధి జాబ్ కార్డును పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, ఈసీ సందీప్, టి ఏ దశరథం, మేటు పావని మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పంచెకట్టు ఓణీల నూతన
వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 27 (తొలివార్త) : అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన దొంతసరపు శిరీష మల్లయ్య గార్ల కుమార్తె కీర్తి శ్రీ మరియు కుమారుడు ఏకేశ్వర నవనీత్, ల, ఓణీల మరియు పంచ కట్టు నూతన వస్త్రాలంకరణ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు జిల్లా సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, పలువురు నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బాల నగేష్, అనుబత్తుల సతీష్, మదకం బద్రి పొడియం మంగ పతి రావు, ఇల్లటూరి మహేష్, బొబ్బాల కృష్ణ, గొల్లపల్లి నరేష్, కంటెం నవీన్, బొబ్బాల సాయి కుమార్, తంగెళ్ళ రాజు, బొల్లు వినోద్, నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ ఈనెల 29న నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన

జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు నవంబర్ 27 (తొలివార్త) : దీక్షా దివస్ కార్యక్రమాన్ని మణుగూరు పట్టణ కేంద్రంలో ఈ నెల నవంబర్ 29న, నిర్వహించనున్న,సందర్భంగా విజయవంతం చేసేందుకు పినపాక నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమష్టిగా కృషి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షను మలుపు తెప్పిన రోజైనటువంటి దీక్షా దివస్ కార్యక్రమంలో,నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని రేగ కాంతారావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ పార్టీ శ్రేణులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.ప్రతి గ్రామంలోని ప్రతి గుంపు నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల పేర్లు, వారి ఫోన్ నంబర్లతో కూడిన జాబితాను స్థానిక నాయకులు సిద్ధం చేసుకోవాలి. అదేవిధంగా సేకరించిన వివరాలను ఈనెల నవంబర్ 29న మణుగూరులో జరిగే దీక్షా దివస్ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్‌లో సంబంధిత నాయకులు తప్పనిసరిగా సమర్పించాలి అని ఆయన తెలిపారు. గ్రామాల వారీగా కార్యకర్తల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకుని కార్యక్రమానికి హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలి అని రేగ కాంతారావు పేర్కొన్నారు. పినపాక,నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామస్థాయి ముఖ్య నాయకులు తమ పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించాలి. కార్యకర్తలు, అభిమానులను నేరుగా కలిసి దీక్షా దివస్ కార్యక్రమానికి ఆహ్వానించాలి.అని ఆయన అన్నారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు మణుగూరుకు తరలివచ్చేలా ప్రత్యేక, మాజీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలి.అని ఆయన అన్నారు. కార్యక్రమ వివరాలు తేదీ: నవంబర్ 29, 2026 (ఆదివారం)- ,వేదిక:మణుగూరు పట్టణంలో ,సమయం: ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు- కార్యక్రమానికి హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు,అభిమానులందరికీ భోజన సదుపాయం ఏర్పాటు,చేయబడుతుంది.కావున పినపాక నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని తమ కార్యక్రమంగా భావించి ముందస్తు ఏర్పాట్లతో పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు.

అర్హులైన ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కవిత పిలుపు



నవంబర్ 27 (తొలివార్త) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, చుంచుపల్లి పాల కేంద్రం పరిధిలోని ప్రజలకు పథకం వివరాలను తెలియజేస్తూ,ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే కుంజ బిక్షం కుమార్తె కుంజ కవిత మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని,ఆమె అన్నారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా, అర్హులైన ప్రతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని, కుంజ కవిత పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఎన్రోల్మెంట్,నమోదు చేసుకోవాలని కుంజ కవిత కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి,అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కవిత తెలిపారు.ఈ పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి, తెలంగాణ ప్రజల తరఫున,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే కుంజ బిక్షం కుమార్తె కుంజ కవిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విలేకరులతో ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్,ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రజల వద్దకు తీసుకువస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కవిత ఆకాంక్షించారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో 12వ రోజు నిత్య అన్నదానం

స్వాములకు అన్నప్రసాద వితరణ





చౌటుప్పల్,నవంబర్ 27 (తొలివార్త): అన్నదానం మహాదానం అన్న సూక్తిని చాటుతూ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ సన్నిధానంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం 12వ రోజుకు చేరుకుంది.తోర్పునూరి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాల ధరించిన అయ్యప్ప స్వాములకు,ఇతర దీక్షాపరులకు మహా అన్నదానం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం దాతలుగా మలిగే శ్రీను గురుస్వామి సన్నిధానం స్వామి,చింతల సుధాకర్ రెడ్డి గురుస్వామి-శ్రావ్య దంపతుల కుమారుడు ప్రభంజన్ రెడ్డి కన్నె స్వామిగా మాల వేసిన సందర్భంగా వారి సోదరి తనుశ్రీ,తాత నానమ్మ యాదిరెడ్డి-రాములమ్మ,వారి శ్రేయోభిలాషులు వ్యవహరించి స్వాములకు అన్నప్రసాదాలను వడ్డించారు.అనంతరం ఆలయ అర్చకులు, స్వాములు దాతల కుటుంబానికి ఆశీర్వచనాలు అందజేశారు.వారికి, వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్ గౌడ్ గురుస్వామి,చెవగొని మహేష్ గౌడ్ గురుస్వామి,కళ్ళెం నాగరాజు గౌడ్ గురుస్వామి,అల్లి కృష్ణ గురుస్వామి,వరగంటి వెంకటేష్ గౌడ్ గురుస్వామి,మరగోని గణేష్ గౌడ్ గురుస్వామి,సొప్పోజు మల్లేష్ చారి గురుస్వామి,ఐతగోని శ్రీను గురుస్వామి,వంగూరి శ్రీను గురుస్వామి,చెరుకు రాము గౌడ్ గురుస్వామి,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్ గురుస్వామి,సందగల్ల సతీష్,మలిగే రవి,పోల్దాస్ రాజు,చెవగొని గణేష్,మీసాల శ్రీకాంత్, మార్గం శేఖర్,మొదిలా రవి,తోర్పునూరి రవి గౌడ్,సాయి గౌడ్,ములుగూరి కళ్యాణ్,మాదగోని ప్రవీణ్,ఎస్.ఎస్ స్వామి,చెరుకు చైతన్య,తిగుళ్ళ ప్రవీణ్,బొంగు ప్రవీణ్,శ్రవణ్ స్వామి, ఉష్కాగుల వెంకటేష్,బోసు,తోర్పునూరి సాయి,శివ,పరుశురాం, తదితర స్వాములు,దేవాలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,దేవాలయ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,పారిశ్రామిక వేత్తలు,భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కుటుంబంలో ఒక్కరు ఎన్రోల్మెంట్ చేసుకోవాలి

సర్పంచ్ మడకం మూలమ్మ





అశ్వాపురం నవంబర్ 27 (తొలివార్త) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి కుటుంబంలో ఒక్కరికి,భరోసా కల్పిస్తూ, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుటుంబ 5,లక్షలు జీవిత బీమా పథకం"పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ శాఖ కమిటీ చైర్మన్, పాయం వెంకటేశ్వర్లు,ఆదేశాలతో, శుక్రవారం అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ అధ్యక్షతన (ప్రతి కుటుంబానికి ఒకరికి ఒక ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా 5 లక్షలు భరోసా) పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మడకం మూలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, మావుళ్ళవాయి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో ప్రజలతో ఈ సందర్భంగా సర్పంచ్,మడకం మూలమ్మ మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు,ప్రతి కుటుంబంలో ఎవరైనా పెద్దదిక్కు కోల్పోతే ఆకుటుంబానికి ఆర్థిక భద్రత, ఆ కుటుంబానికి భరోసా కల్పించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ బీమా,పథకాన్ని,తీసుకువచ్చిందని, సర్పంచ్ మడకం మూలమ్మ పేర్కొన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనుకోని ప్రమాదాలు లేదా అకాల మరణాలు సంభవించినప్పుడు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని,సర్పంచ్ మూలమ్మ తెలిపారు. వెంకటాపురం మావుళ్ళవాయి గ్రామాలలోని ప్రజలు అర్హులైన,కుటుంబాలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ వివరాలను నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని, సర్పంచ్ మడకం మూలమ్మ కోరారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు చేర్చడమే తమ లక్ష్యమని సర్పంచ్ మూలమ్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడకం బద్రి మరియు గ్రామస్తులు కారం వెంకటరావు కురుసం లింగయ్య, కోరగట్టు శ్రీను పెద్దోజుల వెంకటమ్మ స్వయం భూదెమ్మ కల్లూరి రమణ ఈసం రాము అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా
ఘనంగా ర్యాపిడో సేవలు ప్రారంభోత్సవం



భద్రాచలం నవంబర్ 27 (తొలివార్త) : భక్తుల ఆధ్యాత్మిక గమ్యస్థానం భద్రాచలంలో ప్రజా ప్రయాణానికి మరో ఆధునిక సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ బైక్ ట్యాక్సీ సేవా సంస్థ ర్యాపిడో భద్రాచలం పట్టణంలో తన సేవలను, ప్రారంభించింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ర్యాపిడో సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.భద్రాచలంలో ర్యాపిడో సేవలు అందుబాటులోకి రావడం భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ఈ సేవలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు.ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడం,అభినందనీయమని, ర్యాపిడో ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు స్వయం ఉపాధికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి పథంలో ఇలాంటి ఆధునిక సేవలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంటాయని, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంలో ర్యాపిడో సేవలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ర్యాపిడో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, స్థానిక యువకులు, రైడర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అండాల సేకరణ కేసులో
డాక్టర్ పద్మజకు హైకోర్టులో చుక్కెదురు

ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం



భువనగిరి నవంబర్ 27 (తొలివార్త) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అక్రమంగా అండాలను సేకరించినట్లు నమోదైన కేసులో పద్మజ ఫెర్టిలిటీ సెంటర్ యజమానులు డాక్టర్ పి. పద్మజ, డాక్టర్ దుర్గారావులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ డాక్టర్ పద్మజ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు విచారించి కొట్టివేసింది. భువనగిరి పట్టణంతో పాటు హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట ప్రాంతంలో పద్మజ ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ, అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ పద్మజ తన పిటిషన్‌లో వాదించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఓ నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా, దర్యాప్తు తదుపరి దశలో తన పేరును నిందితురాలిగా చేర్చారని కోర్టుకు వివరించారు. అంతేకాకుండా, కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు తాను వైద్య వృత్తికి దూరంగా ఉంటానని, పోలీసుల విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే, ఆమె వాదనలను పరిశీలించిన హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం వెలువరించింది. ఈ పరిణామంతో అక్రమ అండాల సేకరణ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. కేసు దర్యాప్తులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఉపాధ్యాయుల సమావేశంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్.

ఖమ్మం నవంబర్ 27 (తొలివార్త): ఉపాధ్యాయుల సమావేశం కల్లూరు మండలంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగంపై జరుగుతున్న పరిణామాలు సంఘ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ప్రసంగించారు.

విదేశీ విద్యా విధానాల పరిశీలనపై నివేదికలు ఎక్కడ?

విదేశీ విద్య బోధన విధానాలను పరిశీలించే పేరుతో వెళ్లిన బృందాలు ఇప్పటివరకు ఎలాంటి పరిశీలనలు చేశాయి. వాటి ద్వారా ఏం నేర్చుకున్నాయి, ఎలాంటి నివేదికలు రూపొందించాయి అనే వివరాలు వెల్లడించకపోవడం ఆందోళనకరమైన పేర్కొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు.

ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడని కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాలంటే తగినంత మంది ఉపాధ్యాయులు ఉండటం అత్యవసరమని స్పష్టం చేశారు.

ఉన్నత విద్య సెకండరీ విద్య విలీనంపై అభ్యంతరం.

సర్వీస్ రూల్స్ తదితర అంశాలపై స్పష్టత ఇవ్వకుండా ఉన్నత విద్య సెకండరీ విద్యను విలీనం చేయటం చోచాచనీయమని అన్నారు. ఉపాధ్యాయుల హక్కులు సేవ నిబంధనలను పరిధిలో



తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవటం సరైనది కాదని పేర్కొన్నారు.

ఎఫ్ ఎల్ ఎన్ పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి.

ఎఫ్ ఎల్ ఎన్ పరిశీలన పేరుతో అధికారుల పర్యవేక్షణ అధికమైందని దీనివల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారని తెలిపారు. పర్యవేక్షణ విద్యాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలి తప్ప ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేసే విధంగా ఉండకూడదని అన్నారు.

పిఆర్సి సాధనకు దశల వారి పోరాటం.

ఉపాధ్యాయులకు త్వరగా పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ తర్వాత అన్ని ఉపాధ్యాయుల సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటం చేపడుతామని ప్రకటించారు. ఇతర సంఘాలు కలిసి వచ్చిన రాకపోయినా టీఎస్ యుటిఎఫ్ తన పోరాట పంతను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్దీకరణ లక్ష్యం .

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ పునరుద్దిరి కారించాలని టిఎస్ యుటిఎఫ్ పోరాటం చేస్తుందని తెలిపారు. యుపిఎస్ విధానాన్ని కూడా సంఘం ఖండిస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పిఆర్సి సాధించిన అనంతరం ఓ పి ఎస్ రద్దు కోసం అన్ని సంఘాలు ఏకీకరణంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇతర సంఘాలు కలిసి వచ్చిన రాకపోయినా యుటిఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో యూటీఎఫ్ మద్దతు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కొల్లి సత్యనారాయణ అభ్యర్థత్వాన్ని టిఎస్ యుటిఎఫ్ బలపరుస్తుందని ప్రకటించారు. గురుకులాల అన్ని విద్యాసంస్థల్లోని ఒకే టైం టేబుల్ ఉండే విధంగా తగిన నిబంధనలు తీసుకురావాలని తెలియపరిచారు. గురుకులాల పాఠశాలలో పదోన్నతులు షెడ్యూలు విడుదల చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.

ధాన్యం కాటాలలో మోసం రైతులకు టోకర.

రైతులను దోపిడీ చేసిన దళారులపై పీడియాక్ట్ కేసు నమోదు చేయాలి.

వైరా సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్ర డిమాండ్.

వైరా నవంబర్ 27 (తొలివార్త): వైరా మండలంలోని గౌండ్లపాలెం నారపనేనిపల్లి పూసలపాడు గ్రామాలలో దాన్యం కొనుగోలు సందర్భంగా కాటాలలో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేసిన దళారులపై కఠించిన తీసుకోవాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. 75 కిలోల దాన్యం వస్తాను 70 కిలోల బరువుగా వచ్చేలా కాటాలను మార్పులు చేసి రైతులను నిలువునా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక మధ్యవర్తులు నల్లగొండకు చెందిన దాన్యం వ్యాపారులు కుమ్మక్కై వేలాది బస్తాల ధాన్యం కొనుగోలులు రైతులకు తీవ్ర నష్టం కలిగించాలని పేర్కొన్నారు. రైతుల కష్టాన్ని దోచుకునే ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకోవాలని రైతులను మోసం చేసిన దళారులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఏడాది పాటు నిర్బంధించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జరిగిన దాన్యం కొనుగోలును పూర్తిస్థాయిలో విచారించి ప్రతి బస్తాకు ఐదు కిలోల చొప్పున తక్కువగా చెల్లించిన ధాన్యం విలువను లెక్కించి మోసాలకి గురి అయిన రైతులకు తిరిగి చెల్లించాలని కోరారు. పోలీస్ అధికారి యంత్రంగా తక్షణమే జోక్యం చేసుకొని అక్రమ కాటాలపై విచారణ జరిపి రైతులకు రావలసిన సొమ్మును రికవరీ చేసిన న్యాయం చేయాలని అన్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధిత రైతులను సిపిఎం నాయకులు పరామర్శించి వారికి అండగా నిలిచారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. రైతులను పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ నాయకులు కొంగర సుధాకర్ ద్రోణాదుల నాగేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సేలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని నాయకులు తెలిపారు.

ఖమ్మం డిపో కండక్టర్ ఇనపనూరి ఆదాం గుండెపోటుతో మృతి.

నివాళులర్పించిన వివిధ సంఘాల యూనియన్ నాయకులు.





ఖమ్మం నవంబర్ 27 (తొలివార్త): ఖమ్మం డిపో కండక్టర్ ఇనపలూరి యాదవ్ గుండెపూడి తో అకాల మరణం చెందారు. వారి ఆకస్మితక మరణం పట్ల ఖమ్మం డిపో కార్మికులు అన్ని యూనియన్ సంఘాల నాయకులు నివాళులర్పించి విచారణ వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి మనోధార్యాన్ని ప్రసాదించాలని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) తెలంగాణ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) ఖమ్మం డిపో నాయకులు మరియు కార్మికులు ఇనపనురి ఆదాము వృత్తికి ఘన నివాళులు అర్పించారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి.. సుల్తాన్‌పురంలో విషాదం



గుర్రంపోడు నవంబర్ 27 (తొలివార్త): గుర్రంపోడు మండలంలోని సుల్తాన్‌పురం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఏలుకొండ వెంకటమ్మ (48) అనే మహిళ మృతి చెందింది. గురువారం సాయంత్రం ఇంటి ముందు బట్టలు ఆరేసేందుకు ఏర్పాటు చేసిన ఇనుప తీగను పట్టుకోబోయిన ఆమె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి భర్త ఏలుకొండ ఈదయ్య ఫిర్యాదు మేరకు గుర్రంపోడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో సుల్తాన్‌పురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గుండెపోటుతో అందుగుల యాదయ్య మృతి...

కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించిన గ్రామ ప్రజాప్రతినిధులు





గుర్రంపోడు, నవంబర్ 27 (తొలివార్త): మండల పరిధిలోని పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల యాదయ్య గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతివార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మంచికంటి ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీటీసీ నల్ల మంగమ్మ శ్రీరాములు తదితరులు యాదయ్య నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.అలాగే అంత్యక్రియలకు హాజరైన బంధువులు, గ్రామస్థులకు బూసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భోజన సదుపాయం కల్పించారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, అక్కడికి వచ్చిన బంధువులు, గ్రామస్థులకు భోజన ఏర్పాట్లు చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాసిన కొండల్ రెడ్డి, జోగు వెంకన్న, వార్డు సభ్యులు గిరి ఆంజనేయులు, కొండపల్లి గిరి, మల్లోజు గిరాచారి తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

ఉద్యోగాలపై ప్రశ్నిస్తే దాడులా..?

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయలేరు

బావర్చి హోటల్ ఘటనను ఖండించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు, నవంబర్ 27 తొలివార్త: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు దిగడం సరైంది కాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని బావర్చి హోటల్‌లో బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ నిర్వహించిన వినూత్న నిరసన కార్యక్రమం సందర్భంగా జరిగిన దాడి ఘటనపై ఆయన స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడి చేయడమే కాకుండా హోటల్‌లో ప్లేట్లు, గ్లాసులు పగలగొట్టి, ఫర్నిచర్ ధ్వంసం చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీని అమలు చేయాలని నిరుద్యోగులు, యువత ప్రశ్నించడం వారి హక్కు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రశ్నించే గొంతులను దాడులతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి, దాడికి పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాశం గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 27,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్)ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. జగత్గిరిగుట్ట కు చెందిన ఎరువు అశోక్ రెడ్డి కి - రూ.60,000/-కుత్బుల్లాపూర్ కు చెందిన ఏ.శరణప్ప కి - రూ.27,500/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ వనీర్ గణేష్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బండి శ్యామ్ గౌడ్, దుడ్డు రాహుల్, మహేష్ గౌడ్, ఇస్తాన్, సాయి స్వరూప్, వంశి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి కృపాకటాక్షలు భక్తులందరిపై ఉండాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 27,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు శోభ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు జైహింద్, యాదగిరి, విఠల్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆన్లైన్ సేవలు ప్రారంభించిన

జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,కార్పొరేటర్ విమలాదేవి దంపతులు





భద్రాద్రి జిల్లా నవంబర్ 27 (తొలివార్త) : పాత పాల్వంచలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆన్లైన్ సేవలు ప్రారంభించిన జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల, శ్రీనివాసరావు, దంపతులు కార్పొరేటర్ విమలాదేవి, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియలో భాగంగా శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని పాతపాల్వంచ 46వ డివిజన్‌లో నమోదు ప్రక్రియను కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తో కలిసి కొత్వాల ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ జీవిత బీమా కరపత్రాలను ఆవిష్కరణ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆన్లైన్లో సిబ్బంది చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బలహీన వర్గాల శ్రేయస్సుకై అనేక పథకాలు చేపడుతున్నదని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వలన ఆర్థిక స్వాలంబన,చేకూరుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వానికి అండగా నిలవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, వార్డ్ ఆఫీసర్ దామెర్ల నరేష్, ఎ.ఇ. నవీన్, వివిధ డివిజన్ లకు చెందిన వార్డ్ ఆఫీసర్లు సందీప్, నరేష్, ప్రశాంత్, రవీందర్, వరుణ్, ఆర్.పి.లు అరుణ, నాగమణి, పుష్ప, కాంగ్రెస్ నాయకులు ఎస్.ఖాజామియా, కరీం, బొందిల శేషగిరి, లక్ష్మణ్, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు-కేసు నమోదు

చౌటుప్పల్, నవంబర్ 27 (తొలివార్త) : చౌటుప్పల్ పట్టణంలోని సుందరయ్య కాలనీలో నివాసముంటున్న అడ్డంకి తాతారావు (33) దివీస్ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. 26.11.2026న మధ్యాహ్నం సుమారు 14:15 గంటలకు తన గ్లామర్ మోటార్ సైకిల్ నంబర్ యూ 30 దీ 3228 పై పెట్రోల్ పోయించడానికి లక్కారం వద్ద ఉన్న భారత్ పెట్రోల్ బంక్‌కు వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా మరియు అజాగ్రత్తగా వచ్చిన లారీ నంబర్ ఎచీ 34న్గా 7791 అతని మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తాతారావు రోడ్డుపై పడిపోవడంతో తలకు,కుడి చేతికి,కుడి తొడకు,నడుముకు మరియు కుడి పొట్ట భాగంలో తీవ్ర రక్తగాయాలయ్యాయి.స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హయత్‌నగర్‌లోని నీలాద్రి ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై బాధితుడి భార్య అడ్డంకి వరప్రధ ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుడు మృతిచౌటుప్పల్,



నవంబర్ 27 (తొలివార్త) :అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో గత 15 సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతున్న డి.వి. సత్యనారాయణ (77) అనే వృద్ధుడు ఈరోజు ఉదయం సుమారు 09:40 గంటలకు మృతి చెందాడు.సదరు వృద్ధుడిని సుమారు 15 సంవత్సరాల క్రితం ధర్మోజిగూడెం గ్రామ ప్రజలు గుర్తించి, సంరక్షణ నిమిత్తం అమ్మ నాన్న ఆనంద ఆశ్రమానికి తీసుకువచ్చారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్యం నిమిత్తం 23.11.2026 నుండి 26.11.2026 వరకు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. నిన్న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కాగా, ఈరోజు ఉదయం మృతి చెందాడు.ఈ విషయాన్ని ఆశ్రమం వైస్ ప్రెసిడెంట్ సారిపల్లి గణేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 27 (తొలివార్త): హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై టీపీసీసీ అధ్యక్షులతో ఎమ్మెల్యే చర్చించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి బీఎం సందీప్ కుమార్‌తో భేటీ

ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 27 (తొలివార్త): హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి, ఏఐసీసీ నాయకులు బీఎం సందీప్ కుమార్‌ను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు,మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలతో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి శ్రీ బీఎం సందీప్ కుమార్ నిర్వహించిన వన్ టు వన్ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న విధానం తదితర అంశాలను బీఎం సందీప్ కుమార్‌కు వివరించారు.అదేవిధంగా పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ ఇంచార్జ్ సందీప్ కుమార్ తో చర్చించారు.

పంచాయతీ కార్మికుడు చెన్నయ్య మృతి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించిన

మండల ఎంపీడీవో ముత్యాలరావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 27 (తొలివార్త): అశ్వాపురం మండల కేంద్రంలోని గల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న గోకనపల్లి చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల ఎంపీడీవో ముత్యాలరావు, వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చెన్నయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సెక్రెటరీ గద్దల శివకృష్ణ, పంచాయతీ కార్మికులు, ప్రజా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మరో నియోపొలిస్

మియాపూర్ భూములపై హెచ్ఎండీఏ మెగా ప్లాన్!

మియాపూర్ భూములపై 23 ఏళ్ల వివాదానికి సుప్రీంకోర్టు తీర్పుతో తెర

కోకాపేట తరహాలో భారీ లేఅవుట్ అభివృద్ధికి హెచ్ఎండీఏ ప్రణాళిక

సుమారు 400 ఎకరాల్లో ప్లాట్లు ఏర్పాటు చేసి ఈ-వేలం వేయాలని నిర్ణయం

ఈ భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం అంచనా



కోకాపేట, బుద్వేల్ భూముల వేలంతో ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకున్న తెలంగాణ ప్రభుత్వం.. ఇప్పుడు అదే బాటలో మరో భారీ ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లో అత్యంత కీలకమైన మియాపూర్ ప్రాంతంలోని విలువైన ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి, విక్రయించడం ద్వారా భారీగా నిధులు సమీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు శేరిలింగంపల్లి మండల పరిధిలోని సర్వే నంబర్లు 100, 101లలో ఉన్న భూముల్లో మెగా లేఅవుట్ అభివృద్ధి చేసే బాధ్యతను హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ)కు అప్పగించింది.దాదాపు 23 సంవత్సరాలుగా ప్రైవేటు వ్యక్తులు, సొసైటీలతో నడిచిన న్యాయపోరాటంలో ఇటీవలే సుప్రీంకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. మొత్తం 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేయడంతో, ఈ భూములను అభివృద్ధి చేసేందుకు మార్గం సుగమమైంది. తీర్పు అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకున్నారు. ముంబై జాతీయ రహదారికి కేవలం అర కిలోమీటరు దూరంలో ఉండటంతో ఈ భూములకు భారీ డిమాండ్ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న భూమిలో సుమారు 110 నుంచి 150 ఎకరాల వరకు ఆక్రమణల్లో ఉన్నాయి. ఇక్కడ ఇప్పటికే బస్తీలు, కాలనీలు వెలిశాయి. వీటిని ప్రస్తుతానికి తొలగించే పరిస్థితి లేనందున, దీనిపై ప్రభుత్వ స్థాయిలో విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆక్రమణలు పోగా, సుమారు 386 నుంచి 400 ఎకరాల భూమి లేఅవుట్ అభివృద్ధికి అందుబాటులో ఉంది. ఈ భూమిలో విశాలమైన రహదారులు, పార్కులు, గ్రీన్ స్పేస్, ఇతర సామాజిక మౌలిక వసతులు కల్పించేందుకు హెచ్ఎండీఏ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. లేఅవుట్ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ. 600 నుంచి 700 కోట్లు ఖర్చవుతుందని అంచనా. అభివృద్ధి పనులు పూర్తయ్యాక, కోకాపేట నియోపొలిస్ తరహాలోనే ఇక్కడ కూడా ప్లాట్లను ఈ-వేలం ద్వారా విక్రయించనున్నారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం లభిస్తుందని, ఆ నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే లేఅవుట్ అభివృద్ధి పనులు ప్రారంభించి, వేలానికి సంబంధించిన ప్రకటన విడుదల చేసేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది.

యువకుడి శరీరంలో గర్భాశయం - వైద్యుల ఆశ్చర్యం

ఓ 17 ఏళ్ల యువకుడు కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరగా, వైద్య బృందం హెర్నియాగా భావించి శస్త్రచికిత్స చేసింది

అనూహ్యంగా గర్భసంచి ఉన్నట్లు నిర్ధారించారు



వైద్య శాస్త్రానికే సవాల్ విసిరే అరుదైన ఘటనలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తుంటాయి. ప్రకృతి సిద్ధంగా కేవలం మహిళల్లో మాత్రమే ఉండే గర్భాశయం ఓ యువకుడి శరీరంలో బయటపడితే ఎలా ఉంటుంది వినడానికే వింతగా, నమ్మశక్యంగా లేని ఈ అసాధారణ ఘటన ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ ఉదంతంపై డాక్టర్లు చెప్పే సైంటిఫిక్ సమాధానాలు వింటే మీకు కూడా అవునా ఇది నిజమా అనే సందేహం కలగకమానదు. సాధారణ అనారోగ్య సమస్య అనుకుని ఆసుపత్రికి వెళ్లిన ఆ యువకుడికి చికిత్స సమయంలో బయటపడిన నిజం చూసి డాక్టర్లు సైతం విస్మయానికి గురయ్యారు. అసలు ఆ యువకుడి శరీరంలో ఏం జరిగింది ఈ అరుదైన పరిణామం వెనక ఉన్న ఆసక్తికర కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.సాధారణంగా మహిళల్లో ఉండే గర్భాశయం ఓ యువకుడి శరీరంలో బయటపడటం డాక్టర్లను విస్మయానికి గురి చేసింది. వికారాబాద్ జిల్లా పరిగిలో వెలుగు చూసిన ఉదంతమిది. ఆస్పత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, వికారాబాద్ పట్టణానికి చెందిన ఓ 17 ఏళ్ల యువకుడు కడుపు నొప్పి, కుడివైపు వృషణ తిత్తిలో వాపుతో 10 రోజుల కిందట స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరాడు. డాక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో వైద్య బృందం హెర్నియాగా భావించి సర్జరీ చేశారు. ఆ సందర్భంలోనే గర్భసంచి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అనంతరం గర్భసంచిని యువకుడి శరీరం నుంచి విజయవంతంగా తొలగించినట్లు వెల్లడించారు.దాని నమూనాను హైదరాబాద్‌కు టెస్ట్ నిమిత్తం పంపించగా, గురువారం దానికి సంబంధించిన నివేదిక అందింది. అందులో గర్భాశయం ఉన్నట్లు స్పష్టంగా తేలింది. బాలుడికి పదేళ్ల వయసు ఉన్నప్పుడు వృషణం కిందకు దిగకపోవడంతో అప్పట్లోనే సర్జరీ చేయించారు. జన్యుపరమైన, హార్మోన్ల సంబంధిత పరిణామాలతో పురుషుల్లోనూ గర్భాశయం వంటి అంతర్గత ప్రత్యుత్పత్తి అవయవాలు పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇలాంటి కేసులు అరుదుగా వస్తుంటాయని సర్జరీతో సమస్య పరిష్కరించవచ్చని తెలిపారు.

కాకినాడ మత్స్యకారుల మిస్సింగ్ కథ సుఖాంతం

సురక్షితంగా స్వగ్రామానికి చేరుకున్న ఏడుగురు

కాకినాడ జిల్లా మత్స్యకారుల మిస్సింగ్ కథ సుఖాంతమైంది

ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా స్వగ్రామం ఉప్పాడ చేరుకున్నారు

సిగ్నల్స్ అందకపోవడం వల్లే ఫోన్ చేయలేకపోయామని మత్స్యకారులు అన్నారు



ఆచూకీ గల్లంతైన కాకినాడ జిల్లాకు చెందిన మత్స్యకారులు ఎట్టకేలకు స్వస్థలాలకు క్షేమంగా చేరుకున్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లి తప్పిపోయారనుకున్నవారు, తిరిగి ఇళ్లకు చేరుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు వీడి సంతోషం వెల్లివిరిసింది. బోటులో గేర్‌బాక్స్ పాడవడం మినహా పెద్దగా సమస్యలేమీ ఎదురుకాలేదని మత్స్యకారులు తెలిపారు.సముద్రంలో చేపల వేటకు వెళ్లి, ఆచూకీ చిక్కకుండా పోయిన కాకినాడ జిల్లా మత్స్యకారుల కథ సుఖాంతమైంది. ఏడుగురు మత్స్యకారులూ అర్ధరాత్రి దాటాక సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడంతో వారి కుటుంబాల్లో ఆందోళన మాయమై, ఆనందం వ్యక్తమైంది. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ పంచాయతీ శివారు సుబ్బంపేటకు చెందిన ఏడుగురు మత్స్యకారులు ఈ నెల 4న బోటుపై సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. ఒడిశా రాష్ట్రంలోని పారాదీప్ వెళ్లే వరకూ కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నారు. ఈ నెల 19 నుంచి సంబంధాలు తెగిపోయాయి. అదే సమయంలో అక్వాన్ తుపాను తీరం దాటడంతో మత్స్యకారుల కుటుంబాల్లో భయాందోళన మొదలైంది.సురక్షితంగా ఉప్పాడ చేపల రేవుకు: తమవారు ఏమయ్యారోనన్న ఆందోళనతో జాలర్ల కుటుంబ సభ్యులు, మత్స్యశాఖ అధికారులను ఆశ్రయించారు. విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించింది. మెరైన్, కోస్ట్‌గార్డు సిబ్బంది ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా మత్స్యకారుల ఆచూకీ కోసం గాలించారు. ఎంతకీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మిన్నంటింది. వారి రోదనలతో గ్రామంలో విషాదం అలుముకుంది.గురువారం సాయంత్రం 4 గంటల సమయానికి మత్స్యకారుల ఫోన్లు అందుబాటులోకి రావడంతో వారంతా క్షేమంగా ఉన్నారన్న సమాచారం అందింది. దీంతో కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అనకాపల్లి జిల్లా తీర సమీపంలోకి వచ్చేసరికి ఫోన్ సిగ్నల్ అందడంతో మత్స్యకారులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. అప్రమత్తమైన మత్స్యశాఖ కోస్ట్‌గార్డు అధికారులతో మాట్లాడి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి మత్స్యకారులు సముద్ర మార్గాన ప్రయాణించి అర్ధరాత్రి పన్నెండున్నర సమయంలో ఉప్పాడ చేపల రేవుకు సురక్షితంగా చేరుకున్నారు.“సముద్రంలో వేటకు వెళ్లిన తర్వాత వాతావరణం పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణం ఎలా చేయాలని ఆలోచించి బోటును అక్కడే ఆపేశాం. తెల్లవారుజామున బోటు బేరింగ్ పాడైంది. దాన్ని రిపేర్ చేసేటప్పటికి రాత్రయింది. ఆ తర్వాత గేర్ బాక్స్ కూడా మొరాయించడంతో దాన్ని బాగు చేసుకోవడానికే రెండు రోజులు పట్టింది. అప్పటికే ఫోన్లకు సిగ్నల్స్ లేకుండా పోయాయి, ఛార్జింగ్ కూడా అయిపోయింది. సిగ్నల్స్ అందకపోవడం వల్లే ఫోన్ చేయలేకపోయాం” – మత్స్యకారులుమత్స్యశాఖ అధికారులు, కోస్టు గార్డు సిబ్బంది ఉప్పాడ చేరుకొని, మత్స్యకారులతో మాట్లాడారు. అసలేం జరిగిందో వివరాలు తెలుసుకున్నారు. బోటులో గేర్‌బాక్స్‌లో సమస్య తలెత్తడం వల్లే తిరిగి రావడం ఆలస్యమైందని జాలర్లు తెలిపారు. తుపాను సమయంలో వర్షం వల్ల కాస్త ఇబ్బంది మినహా ఎలాంటి ప్రమాదమూ ఎదురుకాలేదని చెప్పారు. సిగ్నల్స్ అందకపోవడం, పరికరాల్లో ఛార్జింగ్ లేకపోవడం వల్ల కుటుంబ సభ్యులకు ఫోన్ చేయలేకపోయామన్నారు. అధికారులు తమ కోసం గాలిస్తున్నారన్న విషయం కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడాకే తెలిసిందని చెప్పారు.

చంపాపేట్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

చంపాపేట్ నవంబర్ 27 (తొలివార్త): ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు ఏడాది క్రితం రూ.17 లక్షల వ్యయంతో పాఠశాలలో జీ+2 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ,



ఇప్పటివరకు వాటికి అవసరమైన కుండీలు ఏర్పాటు చేయకపోవడం, నీటి సౌకర్యం కల్పించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి, పనులు పూర్తిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గారికి ఫోన్ చేసి సమస్యను వివరించి, తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు అతి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడగా, ఈ పాఠశాలలో దాదాపు 700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇంతమంది విద్యార్థులకు కేవలం 8 నుంచి 9 మరుగుదొడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న 32 మంది ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి కూడా సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేదని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ, విద్యాశాఖ అధికారుల బాధ్యత అని, ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇదేనా?

ఒకవైపు “ఇంటిగ్రేటెడ్ స్కూల్స్”, “అంతర్జాతీయ స్థాయి విద్య” అంటూ గొప్పలు చెబుతున్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో విద్యార్థులు కనీస వసతుల కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. విద్యార్థులకు సరైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, డిజిటల్ సదుపాయాలు కల్పించడంలో ఇబ్బందులు ఉంటే, ఈ గొప్ప ప్రకటనలన్నీ ఎవరి కోసం? సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ విజయ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముడుపు రాజిరెడ్డి, రవి ముదిరాజ్, గండికోట శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం.

మాజీ కార్పొరేటర్ కోలుకుల జగన్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 27, తొలి వార్త ప్రతి నిధి. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను ప్రజల సహకారాలతో దశలవారీగా పరిష్కరిస్తానని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. డివిజన్ పరిధి రింగ్ బస్తీలో రూ.5 లక్షల వ్యయంతో మంజూరైన బోర్ ను శుక్రవారం స్థానికులతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు కొలుకు ల జైహింద్, సీనియర్ నాయకులు డి పాపులుగౌడ్,యాదగిరి,వెంకటేష్ ,మనోజ్, జగదీశ్,పాండు,అరుణ్,మంజుల,స్థానికులు పాల్గొన్నారు.

అలుగునూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ

శాఖ అధ్యక్షుడిగా గుండ గాని సైదులు



నూతనకల్, నవంబర్ 27 (తొలివార్త): తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ల ఆదేశానుసారం మండల పరిధిలోని అలుగునూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గుండ గాని సైదులను శుక్రవారం ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి తెలిపారు ఎన్నికైన సైదులుకు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో నాగం సుధాకర్ రెడ్డి గుగులో తు కృష్ణా నాయక్ చురుకంటి చంద్రారెడ్డి భూ రెడ్డి మధుసూదన్ రెడ్డి బంటు బద్రి గుండ గాని వెంకన్న శీను నాగయ్య శివ మల్లేష్ కుశలవ గణేష్ మురళి వెంకటేశ్వర్లు నరేష్ ఉపేందర్ యాక సైదులు సోమయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

భద్రాచలం అభివృద్ధికి సీఎం చంద్రబాబును

కలిసి వినతి పత్రం అందజేసి నిధులు కోరిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు



పాల్వంచ నవంబర్ 27 (తొలివార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పాల్వంచ పట్టణ ప్రాంతంలో పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని శుక్రవారం భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మరియు టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ తో కలిసి భద్రాచలం ప్రాంత సమస్యలపై కలిసి పలు వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా భద్రాచలం సరిహద్దు నుంచి కన్నాయిగూడెం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతిన్న రహదారిని తక్షణమే మరమ్మతులు చేయాలని, నిత్యం వేలాది మంది భక్తులు రాకపోకలు సాగించే పర్ణశాల రహదారిని అభివృద్ధి చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ భద్రాచలంలో కలపాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు.అలాగే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు నిర్మించిన భద్రాచలం--ఎటపాక కరకట్టను మరింత ఎత్తు పెంచి, వెడల్పు చేసి వరద ముప్పు నుంచి ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్పురం, చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులో ఉండేలా చింతూరులో క్రిమినల్ కోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి, రహదారుల మెరుగుదల, వరదల నుంచి ప్రజల రక్షణ, గిరిజన ప్రాంత ప్రజలకు న్యాయ సేవల అందుబాటే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చేసిన ఈ చొరవ పట్ల భద్రాచలం నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీకీ బీసీల ఉసురు తగులుతుంది

బీసీ కులగణన చేయకపోతే బిజెపికి పుట్టగతులు ఉండవు

బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



హైదరాబాద్ నవంబర్ 27 (తొలివార్త): బీసీలకు అక్కరకు రాని ‘డీ’లిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్లు బిల్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపుతుంది కానీ జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చడానికి మాత్రం బీజేపీ కి మనసు రావడం లేదని బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓబీసీ కాలమ్ చేర్చాలని గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.ఓబీసీలకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు బీజేపీ బీసీ ఎంపీలు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణను కేంద్ర ప్రభుత్వం నిర్వహించకపోతే దేశంలో 80 కోట్ల మంది బీసీలు ఏకమై జాతీయ జనగణను బహిష్కరించాలని లింగం గౌడ్ పిలుపునిచ్చారు.

బస్సు కోసం ఎదురుచూసి విసిగిపోయారా అయితే మీకోసమే ఈ వెబ్‌సైట్!

బస్సు కోసం ఎదురు చూసి విసిగిపోయారా అయితే విశాఖకు చెందిన సాఫ్ట్‌వేర్

ఇంజినీర్ మల్లా జ్ఞానేశ్ ఈ ఇబ్బందులకు చెక్‌పెట్టేలా ఒక వెబ్‌సైట్‌ని రూపొందించారు

బస్ స్టాపులకు వెళ్లగానే “మనం వెళ్లాల్సిన బస్సు వస్తుందా, రాదా లేక అప్పుడే వెళ్లిపోయిందా” అనే సందేహం ప్రతి ఒక్కరినీ వేధిస్తుంటుంది. ప్రయాణికుల ఈ నిత్య సమస్యకు విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మల్లా జ్ఞానేశ్ అద్భుతమైన పరిష్కారం చూపారు. ‘వేర్ ఈజ్ మై ట్రైన్’ యాప్ తరహాలో ఆర్టీసీ బస్సులను లైవ్‌లో ట్రాక్ చేసేందుకు ‘ఫైండ్ మై బస్’ (ళీఅఅఽ వీఎ దీబం) పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించారు.ఆలోచనకు పునాది ఇలా : కళాశాల రోజుల్లో విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తూ తాను పడిన ఇబ్బందులే ఈ వెబ్‌సైట్ తయారీకి ప్రేరణనిచ్చాయని జ్ఞానేశ్ తెలిపారు. ఐటీ రంగంలో ఐదేళ్ల అనుభవం, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా (‘వైజాగ్ బ్లాగర్’ ఇన్‌స్టా పేజీ ద్వారా) విద్యార్థులు, ఉద్యోగుల కష్టాలను దగ్గరగా చూడటం ఈ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన పేర్కొన్నారు.ఈ వెబ్‌సైట్‌ను సామాన్యులకు సైతం ఎంతో సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారు. ఏపీఎస్ఆర్టీసీ లైవ్ జీపీఎస్ డేటా ఆధారంగా బస్సు ఏ స్టాప్‌ల మధ్య ఉంది, ఎంత సేపట్లో మన వద్దకు చేరుకుంటుందో వెంటనే తెలుసుకోవచ్చు. మ్యాప్‌లో జూమ్ చేయగానే బస్సుల రకాలను బట్టి రంగులు మారతాయి. పల్లె వెలుగుకు ఆకుపచ్చ, మెట్రో ఏసీ బస్సులకు నీలం, ఎక్స్‌ప్రెస్ బస్సులకు నారింజ రంగులతో ఇట్టే గుర్తుపట్టవచ్చు.విమానాశ్రయ, గ్రామీణ రూట్లు: విశాఖ నుంచి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే ఏఎస్ఆర్-1, ఏఎస్ఆర్-2 రూట్లతో పాటు మారుమూల గ్రామీణ బస్సుల సమాచారం కూడా ఇందులో అందుబాటులో ఉంది.వెబ్‌సైట్‌లో ఏవైనా రూట్ లేదా స్టాప్ వివరాల్లో తప్పులు ఉంటే ప్రయాణికులే నేరుగా సవరణల కోసం రిక్వెస్ట్ పంపేలా ‘ఎడిట్ ఆప్షన్’ ఇచ్చారు.

“చిక్కీ నుంచి గోంద్ లడ్డూ వరకు” చలికాలంలో “ఈ స్వీట్లు” తింటే సూపర్ బెనిఫిట్స్

చలికాలంలో కొన్ని రకాల భారతీయ స్వీట్స్‌ను తినాలని చెబుతోన్న నిపుణులు

అందులోని పోషకాలు వింటర్‌లో వచ్చే కొన్ని సమస్యలతో పోరాడే శక్తిని ఇస్తాయట



చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకు స్వీట్లను చాలా ఇష్టంగా తింటుంటారు. అయితే ప్రస్తుతం రోజులు మారాయి. మారుతున్న జీవనశైలి, డయాబెటిస్ భయంతో చాలా మంది తీపి పదార్థాలను దూరం పెడుతున్నారు. అయితే మామూలు సమయాల్లో ఎలా ఉన్నా చలికాలంలో కొన్ని రకాల ఇండియన్ స్వీట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే వింటర్‌లో వాతావరణ మార్పుల వల్ల కీళ్ల నొప్పులు, రోగనిరోధక శక్తి తగ్గడం, చర్మం పొడిబారడం వంటి ఆరోగ్య సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయని.. వీటి నుంచి బయటపడేందుకు ఆ స్వీట్స్ హెల్ప్ అవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలోనే వింటర్‌లో తినాల్సిన ఆ మిఠాయిలు ఏంటి వాటి వల్ల కలిగే లాభాలు ఇప్పుడు చూద్దాం.

చలికాలంలో తినాల్సిన స్వీట్స్ ఇవే

గజక్

ఉత్తర, మధ్య భారతదేశంలో, ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, మొరెనా ప్రాంతాల్లో చలికాలంలో ఈ స్వీట్ చాలా ప్రసిద్ధి. వేయించిన నువ్వులు లేదా వేరుశనగలను బెల్లం పాకంలో కలిపి, పల్చగా ఆరబెట్టి ముక్కలుగా కట్ చేస్తారు. ఇది తింటున్నప్పుడు పళ్లకు అంటుకోకుండా కరకరలాడుతూ నోట్లో కరిగిపోతుంది. ఈ స్వీట్స్ మరింత రుచికరంగా ఉండేందుకు ఇందులో జీడిపప్పు, పిస్తా వంటి నట్స్ కూడా కలుపుతారు.

పీనట్ చిక్కీ

మహారాష్ట్ర, దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్వీట్‌గాపల్లీ పట్టిని చెప్పొచ్చు. వేయించిన వేరుశనగ పలుకులను బెల్లం పాకంలో కలిపి ఒక పళ్లెంలో పరిచి ముక్కలుగా కట్ చేస్తారు. దీని రుచి చాలా బాగుంటుంది. ఇది కేవలం స్వీట్ మాత్రమే కాదు తక్కువ ధరలో దొరికే అత్యధిక ప్రోటీన్ ఉన్న స్నాక్ కూడా. అందుకే రైల్వే స్టేషన్ల నుంచి మొదలు పెద్ద పెద్ద స్వీట్ షాప్‌లలో కూడా లభిస్తుంది.

నువ్వుల లడ్డు

చలికాలంలో తప్పనిసరిగా తినాల్సిన స్వీట్స్‌లలో ఇది ఒకటి. మరీ ముఖ్యంగా సంక్రాంతి సమయంలో దీనిని తప్పనిసరిగా చేసుకుంటుంటారు. వేయించిన నువ్వులను బెల్లం పాకంలో కలిపి నెయ్యి సాయంతో చిన్న చిన్న లడ్డూలుగా తయారుచేస్తారు. వీటిని తినడం వల్ల శరీరానికి కావలసిన కాల్షియం, ఐరన్ పుష్కలంగా అందుతాయి. పైగా దీనిని స్టోర్ చేసుకోవడం కూడా సులువే.

నువ్వుల బర్ఫీ

నువ్వుల లడ్డుకు ఇది మరో వెర్షన్. నువ్వులు లేదా నువ్వుల పొడిని బెల్లం పాకంలో కలిపి నెయ్యి యూజ్ చేసుకుంటూ ఒక ప్లేట్‌లో పోసి డైమండ్ లేదా చతురస్రాకారంలో కట్ చేస్తారు. గజక్ కంటే ఇది మెత్తగా ఉండి నోట్లో వేసుకోగానే కరిగిపోతుంది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రాంతంలో ఎక్కువగా దీనిని తింటుంటారు.

శనగపిండి లడ్డూ

ఇది కూడా చలికాలంలో తినాల్సిన స్వీట్స్‌లో ఒకటి. నిజానికి సంవత్సరం మొత్తం దీనిని తయారు చేసినా, చలికాలంలో మాత్రం ఇది ఫేమస్. ఇందులోని నెయ్యి శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తుంది. ఇక శనగపిండిని స్వచ్ఛమైన నెయ్యిలో దోరగా వేయించి, బెల్లం కలిపి లడ్డూలుగా చేస్తారు.

డ్రై ఫ్రూట్ గోధుమపిండి లడ్డూ

గోధుమపిండిని నెయ్యిలో వేయించి, దానికి బాదం, జీడిపప్పు పలుకులు, బెల్లం లేదా ఖర్జూరం కలిపి చేసే బలవర్ధకమైన లడ్డు ఇది.చలికాలంలో

పిల్లలు, వృద్ధులలో రోగనిరోధక శక్తిని, స్టామినాను పెంచడానికి ఈ స్వీట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకే చలికాలంలో దీనిని తినాలని చెబుతారు.

గోంద్ లడ్డూ

గోండ్‌ను నెయ్యిలో వేయించి, డ్రై ఫ్రూట్స్, గోధుమపిండి, బెల్లం కలిపి ఈ స్వీట్‌ను తయారు చేస్తారు. శీతాకాలంలో తప్పక తినాల్సిన స్వీట్స్‌లో ఇది ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది. కీళ్ల నొప్పుల నివారణకు, బాలింతలకు, వృద్ధులకు బలం చేకూర్చడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.స్వచ్ఛమైన మిఠాయిలను గుర్తించడంతో పాటు నిల్వ చేయడానికి సూచనలు: స్వీట్లు కొనడంతో పాటు కల్తీ లేని కొనుగోలు చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అలాగే వాటిని స్టోర్ చేయడం కూడా ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో కొన్ని చిట్కాలు ఉపయోగపడతాయని వివరిస్తున్నారు.స్వచ్ఛమైన బెల్లంతో చేసిన మిఠాయిలు కొంచెం ముదురు రంగులో, సహజమైన రుచితో ఉంటాయని.. అలాంటి వాటిని కొనుగోలు చేయాలంటున్నారు. వీలుంటే ఇంట్లో చేసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు.కేవలం నువ్వులు, బెల్లం, నెయ్యితో చేసిన వాటినే ఎంచుకోవాలని.. కృత్రిమ రంగులు కలిపిన వాటి జోలికి వెళ్లకూడదని చెబుతున్నారు.గజక్, చిక్కీలను గాలి చొరబడని డబ్బాలో ఉంచితే నెల రోజుల పాటు తాజాగా ఉంటాయని చెబుతున్నారు. ఇక నెయ్యితో చేసిన లడ్డూలను 2 వారాల్లోపు తినేయాలంటున్నారు.

ఆరోగ్య ప్రయోజనాలు

నువ్వులలో కాల్షియం, ఐరన్ సహా ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో ఎండ తక్కువగా ఉండటం వల్ల వచ్చే విటమిన్ డి లోపాన్ని, ఎముకల బలహీనతను ఇవి తగ్గిస్తాయని వివరిస్తున్నారు.పంచదారకు బదులుగా వాడే బెల్లంలో ఐరన్, మెగ్నీషియం ఉంటాయని.. ఇవి రక్తహీనతను దూరం చేస్తాయంటున్నారు.అదే విధంగా వేరుశనగ, డ్రై ఫ్రూట్స్ వల్ల శరీరానికి సరిపడా ప్రోటీన్ అందుతుందని వివరిస్తున్నారు.గోంద్ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో కీళ్ల నొప్పులను దూరం చేసే గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు.ఈ జాగ్రత్తలు తప్పనిసరి ఇవి చలికాలంలో తప్పక తినాల్సిన స్వీట్స్ అయినప్పటికీ వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. కాబట్టి మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు వీటిని చాలా మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే వ్యక్తిగత వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

పెళ్లి కోసం వేగంగా ‘బరువు’ తగ్గాలనుకుంటున్నారా మీ బాడీలో ఏం జరుగుతుందో తెలుసా

పెళ్లి ఫొటోల్లో నాజూగ్గా కనిపించాలని కోరుకుంటున్న యువత

ఈ క్రమంలోనే బరువు తగ్గేందుకు క్రాష్ డైట్, మందుల వాడకం

మరి వీటి ఎఫెక్ట్ ఎంత



కారణం ఏదైనా ప్రస్తుతం బరువు పెరుగుతున్న వారి సంఖ్య అధికమే. ఈ క్రమంలోనే బరువు తగ్గించుకోవడానికి జిమ్‌లు, డైటింగ్ అంటూ రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. మరీ ముఖ్యంగా పెళ్లికి సిద్ధమయ్యే వధూవరులలో ఈ ఆరాటం మరింత ఉంటుంది. ఎందుకంటే పెళ్లి ఫొటోలు, వీడియోలలో సన్నగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే పెళ్లి సమయానికి బరువు తగ్గాలనే ఉద్దేశంతో క్రాష్ డైట్లు, స్లిమ్మింగ్ డ్రింక్స్ సహా బరువు తగ్గించే ఇంజెక్షన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఒక్కరోజు వేడుక కోసం ఇలా వేగంగా బరువు తగ్గడం ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదంటున్నారు నిపుణులు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.తొందరపాటు వద్దు అధిక బరువు, ఊబకాయం ఉన్నవారు వైద్యుల పర్యవేక్షణలో బరువు తగ్గడం మంచిదే అని.. దీనివల్ల మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి సమస్యల ముప్పు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు. కానీ అలా కాకుండా కొద్దిరోజుల్లోనే భారీగా బరువు తగ్గాలనే ప్రయత్నం ప్రమాదకరం అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆహారం మానేయడం, క్రాష్ డైట్లు వంటివి చేయడం వల్ల కండరాల బలహీనత, పోషకాహార లోపం, జుట్టు రాలడం, అలసట వంటి సమస్యలు వస్తాయంటున్నారు. ఈ సమస్యలతో పాటు మహిళల్లో నెలసరి క్రమం తప్పవచ్చని, వేగంగా బరువు తగ్గడం వల్ల పిత్తాశయంలో సమస్యలు ఏర్పడే ప్రమాదమూ ఉందని హెచ్చరిస్తున్నారు.“క్రాష్ డైట్‌లో వ్యాయామం ఉండదు. కేవలం ఆహారం విషయంలో కఠిన నియమాలు ఉంటాయి. దీని వల్ల బరువు తగ్గినా దీనిని ఆపేసినప్పుడు మళ్లీ వేగంగా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. క్రాష్ డైట్‌లో చాలా వరకు తక్కువ కేలరీల ఫుడ్ తీసుకుంటారు. దీని వల్ల కండరాల బలహీనత, పోషకాహార లోపం, నీరసం, అలసట వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి టెంపరరీగా ఇది మంచిదే అయినా దీర్ఘకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది” – డాక్టర్ లహరి సూరపనేని, న్యూట్రిషనిస్ట్ ఇంజెక్షన్లతో జాగ్రత్త: డైట్లతో పాటు త్వరగా బరువు తగ్గేందుకు చాలా మంది మందులు, ఇంజెక్షన్లు వాడుతుంటారు. అయితే వీటిని వైద్యుల సూచన లేకుండా ఉపయోగించకూడదని సూచిస్తున్నారు. ఈ ఇంజెక్షన్లు ఆకలిని నియంత్రించే హార్మోన్లపై పనిచేస్తూ, కడుపు ఖాళీ అయ్యే ప్రక్రియను నెమ్మదింపజేస్తాయని.. దీంతో ఆకలి తగ్గి, ఆహారం తక్కువగా తీసుకోవడం ద్వారా బరువు తగ్గేందుకు సహాయపడతాయంటున్నారు. కొన్ని ఇంజెక్షన్లు హార్మోన్ ప్రభావాన్ని అనుకరిస్తే, మరికొన్ని అనే రెండు హార్మోన్లపై పనిచేస్తాయంటున్నారు. వీటి వల్ల వికారం, వాంతులు, విరేచనాలు, మలబద్ధకం, కడుపునొప్పి వంటి దుష్ప్రభావాలు ఉండవచ్చంటున్నారు.అదే విధంగా కొందరిలో పిత్తాశయ సమస్యలు, ప్యాంక్రియాటిస్ వాపు వంటి తీవ్రమైన సమస్యల ముప్పు కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇవి కేవలం పెళ్లి కోసం సన్నబడాలనుకునే వారికి సరిపడే మందులు కావంటున్నారు. ఊబకాయం లేదా అధిక బరువుతో పాటు సంబంధిత ఆరోగ్య సమస్యలున్న ఎంపిక చేసిన వ్యక్తులకు మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో నాచిస్తారంటున్నారు. అయితే పెళ్లి తర్వాత గర్భధారణకు ప్రణాళిక ఉంటే వైద్యులకు ముందుగానే తెలియజేయాలని.. ఈ మందులకు సంబంధించి గర్భధారణకు ముందు ప్రత్యేక జాగ్రత్తలు అవసరం అంటున్నారు.“జీఎల్‌పీ 1 మందులు డయాబెటిస్, అధిక బరువుతో బాధపడుతున్నవారికి చాలా మంచిది. అయితే ఈ మందుల వల్ల చాలా మందిలో వాంతులు, విరేచనాలు, మలబద్ధకం, కడుపునొప్పి వంటి ఇబ్బందులు వస్తాయి. ఈ జీఎల్‌పీ మందులు లాంగ్ టర్మ్ వాడాలి. ఎందుకంటే ఒక్కసారి వీటిని ఆపితే మళ్లీ బరువు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి సరైన బరువు మెయింటైన్ చేయాలనుకునేవారు జీవితాంతం వాడాల్సిందే. ఇక ప్యాంక్రియాటిస్ సమస్యతో బాధపడుతున్నవారు, గర్భిణులు వాడకూడదు” – డాక్టర్ శ్రీనివాస్ కందుల, ఎండోక్రినాలజిస్ట్, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ ఆరోగ్యమే అసలైన అందం: తక్కువ కాలంలోనే బరువు తగ్గాలనుకునేవారు క్రాష్ డైట్లు, ఇంజెక్షన్ల వంటివి కాకుండా వైద్యులు సూచించిన విధంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ 30-45 నిమిషాలు నడవడం లేదా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం అలవాటు చేసుకోవాలంటున్నారు. అలాగే పెళ్లికి నెల ముందు నుంచి కాకుండా కనీసం 4 నుంచి 6 నెలల ముందు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రారంభించడం మంచిదని సూచిస్తున్నారు. పెళ్లి రోజున ఫొటోల్లో అందంగా కనిపించడం ఒక్కటే ముఖ్యం కాదు, పెళ్లి తర్వాత జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం కూడా అంతే ముఖ్యమంటున్నారు.

చలికాలంలో గుండెకు ముప్పు ఎందుకు పెరుగుతుంది నిర్లక్ష్యం చేయకూడని వార్నింగ్ సిగ్నల్స్!

శీతాకాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల పెరిగే రక్తపోటు

గుండె రక్తాన్ని పంప్ చేయడానికి సాధారణం కంటే అధిక శ్రమ

ఛాతీ బరువు, చేతులు, దవడల్లో నొప్పి ప్రధాన హెచ్చరికలు

మహిళలు, డయాబెటిస్ బాధితుల్లో ఎసిడిటీ రూపంలో కనిపించే లక్షణాలు

తెల్లవారుజామున విపరీతమైన చలిలో వ్యాయామాలకు దూరంగా ఉండడం మేలు



చలికాలం వచ్చిందంటే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. కానీ, ఇదే సమయంలో గుండె ఆరోగ్యం విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు, ప్రముఖ అంతర్జాతీయ ఆరోగ్య అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గేకొద్దీ గుండెపోటు వచ్చే అవకాశాలు పెరుగుతాయని గణాంకాలు చెబుతున్నాయి. దీని వెనుక ఉన్న శారీరక కారణాలు, గుర్తించాల్సిన ముందస్తు లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం.

శరీరంలో ఏం జరుగుతుంది

ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు మన శరీరం అంతర్గత ఉష్ణోగ్రతను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో రక్తనాళాలు కుంచించుకుపోతాయి. దీనిని వైద్య పరిభాషలో ‘వాసోకన్‌స్ట్రిక్షన్’ అంటారు. రక్తనాళాలు సన్నబడటం వల్ల రక్తపోటు (బీపీ) పెరుగుతుంది. దీంతో గుండె రక్తాన్ని సరఫరా చేయడానికి సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. అంతేకాకుండా, చలికి రక్తం చిక్కబడి రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో దాహం తక్కువగా వేయడంతో నీరు తక్కువగా తాగుతారు. డీహైడ్రేషన్, శారీరక శ్రమ తగ్గడం, సీజనల్ ఫ్లూ లేదా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు కూడా గుండెపై అదనపు భారాన్ని మోపుతాయి. ఇప్పటికే అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారిలో ఇది మరింత ప్రభావం చూపుతుంది.

నిర్లక్ష్యం చేయకూడని హెచ్చరిక సంకేతాలు

గుండెపోటు ఎప్పుడూ ఛాతీలో తీవ్రమైన నొప్పితోనే మొదలవుతుందనుకోవడం పొరపాటు. కొన్నిసార్లు అది చిన్న అసౌకర్యంగా కనిపించవచ్చు. ఛాతీ మధ్యలో ఒత్తిడి, పట్టేసినట్లు లేదా బరువుగా అనిపించడం...ఆ నొప్పి ఎడమ చేతికి, భుజాలకు, మెడ, దవడ లేదా వెన్నుభాగానికి వ్యాపిస్తే జాగ్రత్త పడాలి. ఎలాంటి శ్రమ చేయకపోయినా అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగితే అలర్ట్ కావాలి.చలి వాతావరణంలోనూ అకారణంగా చెమటలు పట్టడం, తల తిరిగినా జాగ్రత్త పడాల్సిందే. తీవ్రమైన అలసట, నీరసం లేదా వికారం ఉంటే అనుమానించాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, డయాబెటిస్ బాధితుల్లో స్పష్టమైన ఛాతీ నొప్పి లేకుండా కేవలం తీవ్రమైన అలసట, గ్యాస్ లేదా ఎసిడిటీలాంటి అసౌకర్యం రూపంలోనూ లక్షణాలు బయటపడవచ్చు. వీటిని గ్యాస్ట్రిక్ సమస్యగా భావించి ఉపేక్షించకూడదు.

పాటించాల్సిన జాగ్రత్తలు

ఉదయాన్నే విపరీతమైన చలి ఉన్నప్పుడు మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లకుండా, కాస్త ఎండ వచ్చిన తర్వాతే నడక ప్రారంభించడం మంచిది. చలి నుంచి రక్షణ పొందేందుకు ఉన్ని దుస్తులు ధరించి శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలి. రోజువారీగా తగినంత గోరువెచ్చని నీరు తాగుతూ శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవాలి. నూనెలు, కొవ్వు పదార్థాలు, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. బీపీ, షుగర్ రోగులు తమ మందులను క్రమం తప్పకుండా వాడుతూ, వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. చలికాలంలో గుండె ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం, శరీర సంకేతాలను సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించడమే అత్యుత్తమ రక్షణ కవచం.

సాధారణ ఉప్పుకు బదులు ఇది వాడితే..

లక్షల ప్రాణాలు కాపాడొచ్చు ‘నేచర్ హెల్త్’ కీలక అధ్యయనం

ఉప్ప మార్పుతో ఏటా 4 లక్షల ప్రాణాలు కాపాడొచ్చని వెల్లడి

‘నేచర్ హెల్త్’ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం

సోడియం తగ్గించి పొటాషియం పెంచే ప్రత్యేక ఉప్పుతో ప్రయోజనం

గుండె, కిడ్నీ జబ్బుల నివారణలో కీలక ముందడుగు

ప్రభుత్వ మద్దతుతో అమలు చేస్తే ఆరోగ్య భారత్‌కు మేలు



భారతదేశంలో మనం రోజూ వంటల్లో వాడే సాధారణ ఉప్పుకు బదులుగా పొటాషియం అధికంగా ఉండే ఉప్పును వాడితే ఏటా దాదాపు 4 లక్షల మరణాలను నివారించవచ్చని ఒక సంచలన అధ్యయనం వెల్లడించింది. అంతేకాకుండా, గుండె సంబంధిత వ్యాధులు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల బారిన పడే 15 లక్షల కొత్త కేసులను కూడా అరికట్టవచ్చని స్పష్టం చేసింది. ప్రఖ్యాత ‘నేచర్ హెల్త్’ జర్నల్‌లో ఈ మోడలింగ్ అధ్యయనం ప్రచురితమైంది.

ఏమిటీ పొటాషియం ఉప్ప

సాధారణ ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ప్రతిపాదిత పొటాషియం ఉప్పులో.. కొంత సోడియం క్లోరైడ్‌కు బదులుగా (సాధారణంగా 25% వరకు) పొటాషియం క్లోరైడ్‌ను కలుపుతారు. ఇది చూడటానికి, రుచికి, వంట చేయడానికి సాధారణ ఉప్పు లాగే ఉంటుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి, అసంక్రమిత వ్యాధుల భారాన్ని తగ్గించడానికి సోడియం తక్కువగా ఉన్న ఇలాంటి ఉప్పు ప్రత్యామ్నాయాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సిఫార్సు చేస్తోంది.

భారత్‌కు ఎందుకింత ముఖ్యం

భారతీయుల ఆహారంలో ఉప్పు వాడకం ఎక్కువ. అదే సమయంలో పండ్లు, కూరగాయల ద్వారా శరీరానికి అందాల్సిన పొటాషియం చాలా తక్కువగా లభిస్తుంది. శరీరంలో అధిక సోడియం, తక్కువ పొటాషియం రెండూ రక్తపోటును పెంచుతాయి. ఇదే గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం. పొటాషియం కలిపిన ఉప్పు ఈ రెండు సమస్యలను ఒకేసారి పరిష్కరిస్తుంది. ఈ అధ్యయనాన్ని ‘ది జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్’ పరిశోధకులు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మార్పుతో ఏటా సుమారు 30 లక్షల మరణాలను నివారించవచ్చని, ఈ ప్రయోజనం అత్యధికంగా పొందే దేశాల్లో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని అంచనా వేశారు.

భద్రతపై ఆందోళనలు.. వాస్తవాలు

కొంతమందిలో, ముఖ్యంగా తీవ్రమైన కిడ్నీ వ్యాధులతో బాధపడేవారిలో పొటాషియం ఉప్పు వాడకం వల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు (హైపర్‌కలేమియా) పెరిగే ప్రమాదం ఉందనే ఆందోళన ఉంది. అయితే, ఈ అధ్యయనంలో అలాంటి వారిలో కూడా రక్తపోటు తగ్గడం వల్ల కలిగే ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయని తేలింది. అయినప్పటికీ, తీవ్రమైన కిడ్నీ సమస్యలు ఉన్నవారు, పొటాషియం స్థాయిలను పెంచే మందులు వాడేవారు వైద్యుల పర్యవేక్షణలో, సరైన అవగాహనతో, ప్యాకెట్లపై స్పష్టమైన లేబులింగ్ చూసి దీనిని వాడాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.ఎన్డీటీవీ కథనం ప్రకారం.. ఈ మార్పును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగితే తక్కువ ఖర్చుతో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే ఒక అద్భుతమైన అవకాశంగా ఈ అధ్యయనం పేర్కొంది. దీనికి ప్రభుత్వ విధానపరమైన మద్దతు, సులభంగా లభించేలా చూడటం అవసరం.

రొమ్ము క్యాన్సర్‌కు రోజుకో మాత్ర.. ‘విల్సర్టీ’కి అమెరికా ఎఫ్‌డీఏ ఆమోదం

రొమ్ము క్యాన్సర్ ఔషధం విల్సర్టీకి అనుమతి

గత 20 ఏళ్లలో ప్రారంభ దశ రోగుల కోసం వచ్చిన తొలి హార్మోన్ థెరపీ

క్యాన్సర్ మళ్లీ తిరగబెట్టే ముప్పును 30 శాతం తగ్గించిన కొత్త ఔషధం

రెండు దశల క్యాన్సర్‌కూ ఆమోదం పొందిన ఏకైక ఎస్ఈఆర్డీ డ్రగ్

అమెరికా మార్కెట్లో నెలకు 22,500 డాలర్లుగా నిర్ణయించిన ధర



రొమ్ము క్యాన్సర్ చికిత్సలో మరో కీలక ముందడుగు పడింది. ప్రముఖ అంతర్జాతీయ ఔషధ తయారీ సంస్థ ‘రోష్’ అభివృద్ధి చేసిన ‘విల్సర్టీ’ (జెనరిక్ పేరు: గిరెడెస్ట్రాంట్) అనే మాత్రకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. ప్రారంభ దశలో (ఎర్లీ-స్టేజ్) ఉన్న నిర్దిష్ట రొమ్ము క్యాన్సర్ రోగుల కోసం రోజుకు ఒకసారి వేసుకునేలా ఈ ఔషధాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. గత 20 ఏళ్లకు పైగా కాలంలో ప్రారంభ దశ రొమ్ము క్యాన్సర్ కోసం ఓ సరికొత్త హార్మోన్ థెరపీకి ఎఫ్‌డీఏ అనుమతి లభించడం ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ ఔషధాన్ని ఈస్ట్రోజెన్ రిసెప్టర్ పాజిటివ్ హెచ్ఈఆర్2 నెగెటివ్ కలిగిన స్టేజ్ 1, స్టేజ్ 2 లేదా స్టేజ్ 3 రొమ్ము క్యాన్సర్ బాధితులకు ఉపయోగించనున్నారు. ముఖ్యంగా శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత క్యాన్సర్ మళ్లీ తిరగబెట్టే (రికవరెన్స్) ప్రమాదం మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఉన్న రోగులకు ఇది ఎంతో మేలు చేస్తుందని వైద్య వర్గాలు వెల్లడించాయి. విల్సర్టీ అనేది ‘సెలెక్టివ్ ఈస్ట్రోజెన్ రిసెప్టర్ డిగ్రేడర్’ విభాగంలో పనిచేస్తుంది. ఇది శరీరంలోని ఈస్ట్రోజెన్ సంకేతాలను అడ్డుకోవడంతో పాటు క్యాన్సర్ కణాల్లోని ఈస్ట్రోజెన్ రిసెప్టర్ల స్థాయిని గణనీయంగా తగ్గిస్తుంది. దీనివల్ల హార్మోన్ల కారణంగా పెరిగే కణితుల విస్తరణను సమర్థంగా నియంత్రించడం సాధ్యమవుతుంది.దాదాపు 4,170 మంది రోగులపై ఐదేళ్ల పాటు నిర్వహించిన మూడో దశ ‘లిడ్-ఎరా బ్రెస్ట్ క్యాన్సర్’ క్లినికల్ ట్రయల్స్ ఆధారంగా ఎఫ్‌డీఏ ఈ ఆమోదం తెలిపింది. సంప్రదాయ ఎండోక్రైన్ థెరపీలతో (టామోక్సిఫెన్ లేదా ఆరోమాటేస్ ఇన్హిబిటర్స్) పోలిస్తే, విల్సర్టీ వాడిన వారిలో క్యాన్సర్ మళ్లీ తిరగబెట్టే లేదా మరణించే ముప్పు 30 శాతం తగ్గినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. అంతేకాకుండా, సైడ్ ఎఫెక్ట్స్ కారణంగా చికిత్సను మధ్యలోనే నిలిపివేసిన వారి శాతం కూడా ప్రామాణిక చికిత్సలతో (8.2%) పోలిస్తే ఈ కొత్త ఔషధంలో (5.3%) చాలా తక్కువగా ఉండటం విశేషం.ఇటీవల నవంబర్ 16న స్థానికంగా తీవ్రమైన లేదా ఇతర శరీర భాగాలకు వ్యాపించిన (మెటాస్టాటిక్) క్యాన్సర్ రోగుల కోసం విల్సర్టీతో పాటు ఎవెరోలిమస్ కలయికకు ఎఫ్‌డీఏ అనుమతినిచ్చింది. దీంతో ప్రారంభ దశతో పాటు ముదిరిన దశల రొమ్ము క్యాన్సర్ చికిత్సకు ఆమోదం పొందిన మొట్టమొదటి, ఏకైక ఎస్ఈఆర్డీ ఔషధంగా విల్సర్టీ నిలిచిందని రోష్ సంస్థ వెల్లడించింది.వ్యాపార పరంగానూ ఈ డ్రగ్‌పై మార్కెట్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గరిష్ఠంగా దీని విక్రయాలు 14 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోవచ్చని విశ్లేషకులు భావిస్తుండగా, 2027 నాటికి 500 నుంచి 600 మిలియన్ల స్విస్ ఫ్రాంక్స్ అమ్మకాలను సాధించాలని రోష్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో నెలకు సరిపడా మోతాదు ధరను 22,500 డాలర్లుగా నిర్ణయించారు. క్యాన్సర్ మళ్లీ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్న ఎర్లీ-స్టేజ్ రోగులకు ఈ కొత్త చికిత్సా విధానం ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

భారత ఐటీ స్టాక్స్ ఊహించని విజయం అమెరికాకు ఎందుకంత భయం



అమెరికా టెక్ స్టాక్స్ తడబడుతున్నా, ట్రంప్ కొత్త పన్నులు, వడ్డీ రేట్ల పెంపు.. ఇలా ఎన్ని సమస్యలున్నా మన ఐటీ షేర్లు మాత్రం దూసుకెళ్తున్నాయి. అసలు కారణం ఏంటి ఈరోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో టీసీఎస్ షేర్లు రూ. 2,523.60 వద్ద ప్రారంభమై రూ. 2,640 వరకు పెరిగాయి. అంటే దాదాపు 5% లాభపడ్డాయి. అదేవిధంగా, ఇన్ఫోసిస్ రూ. 1,151 నుంచి రూ. 1,185కి చేరింది. ఒక్కరోజే 4.69% కంటే ఎక్కువ లాభాన్ని నమోదు చేసింది. హెచ్‌సీఎల్ 6.28%, టెక్ మహీంద్రా 3.33%, విప్రో సుమారు 4% చొప్పున లాభపడ్డాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోంది. దీంతో ఫెడరల్ రిజర్వ్ బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను పెంచడం ఖాయమని తేలిపోయింది. దూసుకెళ్లిన ఐటీ స్టాక్స్.. భారీగా పెరిగిన నిఫ్టీ ఐటీ ఇండెక్స్..! ఈ వడ్డీ రేట్ల పెంపు వల్ల, భారీ అప్పులతో నడుస్తున్న ఏఐ కంపెనీలు ఇప్పుడు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల అవి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటాయని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ ప్రభావంతో, ఇన్వెస్టర్లు గ్లోబల్ ఏఐ స్టాక్స్‌ను 'వచ్చిన లాభం చాలు' అనుకుని అమ్మేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ వల్ల పెద్దగా ప్రభావం పడని భారత ఐటీ కంపెనీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎందుకంటే, మన ఐటీ కంపెనీలకు అప్పులు తక్కువ, చేతిలో నగదు నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. =వషశీఎవఅఎవఎ టశీతీ ఎశీబ ఏఐ దెబ్బ: ఐటీ షేర్లు కుప్పకూలాయి, మీ ఉద్యోగం సేఫేనా ఏఐ రంగంలో నెలకొన్న ఈ అనిశ్చితి కారణంగా, నవంబర్ నెలలోనే విదేశీ ఇన్వెస్టర్లు భారత స్టాక్స్‌లో సుమారు రూ. 1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. ఇదిలా ఉండగా, భారత వస్తువులపై 25% వరకు పన్ను విధించాలని అమెరికా వాణిజ్య శాఖ అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అయితే, ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరితే, ఈ పన్ను 17%కి తగ్గే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఏఐ టెక్నాలజీ సేవల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు భారత ఐటీ సంస్థలను సంప్రదిస్తున్నాయి. అంతేకాదు, చాలా కంపెనీలు తమ టెక్ బృందాలను పూర్తిగా మన ఐటీ కంపెనీలకు అప్పగించి, టెక్నాలజీ బాధ్యతలన్నీ అప్పజెప్పడానికి సిద్ధమవుతున్నాయి. ఏఐ ప్రభావం ఐటీ ఉద్యోగాలు, ఫ్రెషర్లకు భారీ దెబ్బ! దీంతో భారత ఐటీ సేవల రంగానికి కొత్త వ్యాపార అవకాశాలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. ఏఐ రంగంతో సమానమైన వృద్ధి కాకపోయినా, కొత్త టెక్నాలజీలో వ్యాపారం దక్కించుకోవడం ఐటీ రంగానికి పెద్ద బలంగా మారింది.

ఐదేళ్లలో 5,822 శాతం రాబడి ఇచ్చిన మల్టీబ్యాగర్ స్టాక్ ఇదే..!



ఎస్జీ మార్ట్ షేరు ప్రైస్ దూసుకెళ్తోంది. బుధవారం ఎస్జీ మార్ట్ షేర్ 20 శాతం లోయర్ సర్క్యూట్ తాకినప్పటికీ గురువారం తిరిగి కోలుకుంది. గురువారం నాటి ట్రేడింగ్ సెషన్ లో 4 శాతం వరకు లాభపడింది. ఎన్ఎస్ఈ లో ఎస్జీ మార్ట్ షేర్లు రూ.749 వద్ద ప్రారంభమయ్యాయి. నవంబర్ 26న ఈ షేరు ఇంట్రాడేలో గరిష్టంగా రూ.865 స్థాయిని తాకాయి. గురువారం ఈ షేరు ధర పెరగడానికి ఎటువంటి నిర్దిష్ట ప్రాథమిక కారణం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం ఈ రోజు ట్రేడింగ్‌లో దాదాపు 93.56 లక్షల షేర్లు చేతులు మారాయి. కంపెనీ డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల గురువారం (నవంబర్ 26) జరగాల్సిన బోర్డు సమావేశాన్ని రద్దు చేసినట్లు ఎస్జీ మార్ట్ పేర్కొంది.ఈక్విటీ షేర్లు లేదా కన్వర్టబుల్ సెక్యూరిటీల జారీ ద్వారా నిధుల సమీకరణ ప్రతిపాదనను పరిశీలించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గతంలో (నవంబర్ 22న) కంపెనీ ఫైలింగ్ లో పేర్కొంది. ప్రిఫరెన్షియల్ ఇష్యూ, రైట్స్ ఇష్యూ, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ లేదా ఇతర చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా నిధులను సేకరించే అంశాన్ని ఈ సమావేశంలో చర్చించాల్సి ఉంది. సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్జీ మార్ట్ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 8 శాతం తగ్గి రూ.156 కోట్లకు చేరుకుంది. అయితే జూన్ త్రైమాసికంతో పోలిస్తే 19% వృద్ధిని నమోదు చేసింది. కుప్పకూలిన రాగి ధర.. భారీ పతనంతో బేర్ మార్కెట్లోకి ఎంట్రీ.. కొనుగోలుపై నిపుణులు కీలక సూచన.. నికర లాభం గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగి రూ.54 కోట్లకు చేరుకోగా, గత త్రైమాసికంతో పోలిస్తే 19% వృద్ధిని సాధించింది. కంపెనీ తన నిర్వహణ పనితీరులోనూ గణనీయమైన మెరుగుదల కనబరిచింది. ఇన్వెస్టర్ ప్రెజెంటేషన్ ప్రకారం, ఈబీఐటీడీఏ గత ఏడాదితో పోలిస్తే 157 శాతం పెరిగి రూ.72 కోట్లకు చేరుకుంది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 23 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎబిట్డా మార్జిన్ గత ఏడాదితో పోలిస్తే 297 బేసిస్ పాయింట్లు, గత త్రైమాసికంతో పోలిస్తే 12 బేసిస్ పాయింట్లు పెరిగి 4.6 శాతానికి పెరిగింది. ఎస్జీ మార్ట్ సంస్థ దీ2దీ మెటల్ ట్రేడింగ్ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇది స్టీల్ సర్వీస్ సెంటర్లు, డౌన్‌స్ట్రీమ్ పంపిణీ వ్యవస్థల ద్వారా తన సేవలను అందిస్తోంది. ఈపీసీ కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు డీలర్లు, రిటైలర్లు వంటి విభిన్న కస్టమర్లకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది. దీర్ఘకాలంలో ఎస్జీ మార్ట్ షేర్లు భారీ వృద్ధిని నమోదు చేశాయి. గత ఐదేళ్లలో ఇవి 5,822.92 శాతం రాబడిని (మల్టీబ్యాగర్ రిటర్న్స్) అందించాయి. గత 10 ఏళ్లలో ఈ స్టాక్ 43,099 శాతం పెరగ్గా.. గత ఏడాది కాలంలో 145.84% వృద్ధిని సాధించింది. ఈ ఏడాది ప్రారంభం నుండి చూస్తే ఈ స్టాక్ 126.39 శాతం పెరిగి పెట్టుబడిదారులకు మంచి లాభాలను అందించింది. ఈ స్టాక్ గత వారంలో 13.94 శాతం, గత రెండు వారాల్లో 4.70 శాతం మేర తగ్గుదల కనిపించింది. ఈ స్వల్పకాలిక బలహీనత ఉన్నప్పటికీ గత నెలలో ఎస్జీ మార్ట్ షేర్లు 8.56 శాతం పెరిగాయి. గత మూడు నెలల్లో 3.36% వృద్ధిని నమోదు చేశాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

దూసుకెళ్లిన ఐటీ స్టాక్స్.. భారీగా పెరిగిన నిఫ్టీ ఐటీ ఇండెక్స్..!



గత రెండేళ్లుగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటున్న భారత ఐటీ స్టాక్స్.. గత రెండు నెలల నుంచి కాస్త తెరుకుంటున్నాయి. అయినప్పటికీ ఇప్పటికీ భారత ఐటీ కంపెనీలు ఒత్తిడిలోనే ఉన్నాయి. తాజాగా గురువారం భారతీయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) స్టాక్స్ భారీగా పుంజుకున్నాయి. విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నేతృత్వంలో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2 శాతానికి పైగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టాక్స్‌లో కొనసాగుతున్న బలహీనత మధ్య భారతీయ ఐటీ స్టాక్స్ నిలకడగా రాణిస్తున్నాయి. మరోవైపు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ భారీ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించింది.ఉదయం దాదాపు 11:10 గంటలకు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.3 శాతం అధికంగా ట్రేడవుతూ, అగ్రగామి రంగ లబ్ధిదారుగా నిలిచింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఈ ఇండెక్స్ 33,000 మార్కును దాటి, 33,037 గరిష్ట స్థాయిని తాకింది. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 390 పాయింట్లు పెరిగి 84,328 వద్ద ముగియగా, నిఫ్టీ 50 65 పాయిం ట్లు 25,884 వద్ద ముగిసింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్‌లోని 10 షేర్లు లాభాల్లో ట్రేడయ్యాయి. విప్రో 4.2 శాతం పెరిగి రూ. 196.9కి చేరడంతో లాభాల్లో అగ్రగామిగా నిలిచింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ సుమారు 3 శాతం చొప్పున లాభపడగా, పర్సిస్టెంట్ సిస్టమ్స్, ఎల్‌టీఎం సుమారు 2 శాతం చొప్పున పురోగమించాయి. చిన్న ఉద్యోగం కోసం కిలో మీటర్ క్యూ.. ఇది దేశంలోని నిరుద్యోగానికి నిదర్శనం..! టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), టెక్ మహీంద్రా 1.7 శాతానికి పైగా లాభపడ్డాయి. నిఫ్టీ 50లో అత్యధిక లాభాలు పొందిన టాప్ 10 షేర్లలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ ఉన్నాయి. ఎంఫసిస్, ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్, కోఫోర్జ్ కూడా స్వల్ప లాభాలతో ట్రేడయ్యాయి. ఇటీవలి సెషన్లలో భారతీయ ఐటీ స్టాకులు ప్రపంచ ఏఐ-సంబంధిత టెక్నాలజీ స్టాక్‌లతో వ్యతిరేక సంబంధాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఏఐ స్టాక్స్ పడిపోతే భారత ఐటీ స్టాక్స్ పెరుగుతున్నాయి. ఏఐ స్టాక్స్ పెరిగితే భారత ఐటీ స్టాక్స్ తగ్గుతున్నాయి. అయితే ఐటీ స్టాక్స్ ఇంకా పెరిగాల్సిన అవసరం ఉండాలని నిపుణులు చెబుతున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

చిన్న ఉద్యోగం కోసం కిలో మీటర్ క్యూ.. ఇది దేశంలోని నిరుద్యోగానికి నిదర్శనం..!



గత రెండు మూడేళ్లుగా నిరుద్యోగం పెరిగిపోతుంది. అప్పట్లో ఐటీ నియామకాలు భారీగా జరిగేవి. కానీ ఈ మధ్య తగ్గిపోయింది. సంవత్సరానికి లక్షల మంది గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకోని బయటకు వస్తున్నారు. కానీ వారికి ఉద్యోగాలు దొరకడం లేదు. ఇందుకు తాజాగా వైరల్ అయిన ఓ వీడియో నిదర్శనం కానుంది. హైదరాబాద్‌లోని విప్రో బయట వాక్-ఇన్ ఇంటర్వ్యూ కోసం వందలాది మంది ఉద్యోగార్థులు క్యూలో నిలబడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో దేశంలోని ఉద్యోగాలు, నిరుద్యోగం, విద్యా వ్యవస్థపై చర్చకు దారి తీసింది. ఈ వీడియోలో నిరుద్యోగులు రోడ్డు పక్కన, పార్క్ చేసిన వాహనాల చుట్టూ తిరిగి కంపెనీ గేటు వరకు క్యూ లైన్ లో నిల్చనున్నారు. హైదరాబాద్‌లోని విప్రో వాక్-ఇన్ ఇంటర్వ్యూకు మించి ఉద్యోగాలపై చర్చ కొనసాగుతోంది. ఇంజనీరింగ్, ఐటీ అత్యంత సురక్షితమైన వృత్తులు కాని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. సమాజంలో చాలా మంది వారి పిల్లలను ఇంజినీరింగ్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారన గుర్తు చేస్తున్నారు. బీ.టెక్ మాత్రమే చేయదగిన డిగ్రీ అని, సాఫ్ట్‌వేర్ మాత్రమే గౌరవప్రదమైన వృత్తి అని విద్యార్థులకు బోధిస్తున్నారని మరొకరు కామెంట్ చేశారు. కంపెనీలు ఇప్పటికీ ఈ విధంగా వాక్-ఇన్ ఇంటర్వ్యూలు ఎందుకు నిర్వహిస్తున్నాయని కొందరు యూజర్లు పేర్కొంటున్నారు. అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయడానికి సాంకేతికతను ఉపయోగించాలని కోరుతున్నారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 10న తొలి యాపిల్ స్టోర్ ప్రారంభం.. ఎక్కడంటే..! దేశంలోని అధిక జనాభాతో పాటు పరిమిత సంఖ్యలో ఉన్న ఉద్యోగాల కోసం తీవ్రమైన పోటీ ఉండటమే కారణమని పేర్కొంటున్నారు. కొందరు విద్యా వ్యవస్థను, అలాగే యువతను సంప్రదాయ వృత్తులను ఎంచుకునేలా ఒత్తిడి చేస్తున్న సామాజిక పీడను తప్పుబట్టారు. చాలామందికి ఈ వీడియో ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నారు. డిగ్రీ ఇకపై సరైన జీతంతో కూడిన మంచి ఉద్యోగానికి హామీ ఇవ్వదని గుర్తుంచుకోవాలి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

హైదరాబాద్‌లో డిసెంబర్ 10న తొలి యాపిల్ స్టోర్ ప్రారంభం.. ఎక్కడంటే..!



ఇండియాలో ఐ ఫోన్ స్టేటస్ సింబర్ అయిపోయింది. దీంతో చాలా మంది యాపిల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారు. అలాగే పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్ యేన్సర్లు కూడా ఐ ఫోన్లు వాడుతున్నారు. దీంతో యాపిల్ కంపెనీ భారత్ పెద్ద మార్కెట్ గా అవతరించింది. అయినప్పటికీ భారత్ లో ఐ ఫోన్ల స్టోర్లు చాలా తక్కువ. ఎక్కువ మంది ఆన్ లైన్ లోనే ఈ ఫోన్లు కొనుగోలు చేస్తున్నారు. కొంత మంది విదేశాల నుంచి ఐ ఫోన్లు తెప్పించుకుంటున్నారు. అయితే ఇండియాలో ఐ ఫోన్ స్టోర్లు కేవలం నాలుగు మాత్రమే ఉన్నాయి. ఇండియాలో ఐ ఫోన్లు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నా.. కొత్తగా స్టోర్లు ఎందుకు తెరవడం లేదని చాలా మందికి ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో యాపిల్ స్టోర్లు లేకపోవడాన్ని చాలా మంది అడుగుతున్నారు. తాజాగా యాపిల్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లో కూడా యాపిల్ స్టోర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ స్టోర్ లో కంపెనీకి చెందిన అన్ని రకాల ఉత్పత్తులు, సేవలు లభిస్తాయని ఆ కంపెనీ తెలిపింది. కస్టమర్లకు సాంకేతిక సహకారం అందించడానికి నిపుణులు, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, బిజినెస్ టీమ్స్ ఇక్కడ అందుబాటులో ఉంటాయని ఆపిల్ ప్రకటించింది. హైదరాబాద్‌కు పెర్ల్ సిటీగా ఉన్న పేరును ప్రతిబింబించేలా ఈ స్టోర్‌లోగోను డిజైన్ చేసినట్లు పేర్కొంది. ముత్యం ఆకారంలో ఉండే ఆపిల్ లోగోను స్టోర్ బయట ఏర్పాటు చేసినట్లు కంపెనీ ప్రకటించింది. హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి మరో చెరువు..! హైదరాబాద్‌లో ఇప్పటికే ఆపిల్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్, రిటైల్ కస్టమర్ కేర్ టీమ్స్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. తమ భారత్ కార్యకలాపాల్లో ఈ నగరానికి ప్రత్యేక స్థానం ఉందని ఆపిల్ గుర్తు చేసింది. ఫోటోగ్రఫీ, వీడియో క్రియేషన్, డ్రాయింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు టుడే ఎట్ ఆపిల్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తామని తెలిపింది. ఇక్కడ కస్టమర్లు ఉచితంగా శిక్షణ పొందవచ్చని కంపెనీ పేర్కొంది. ఇంతకీ హైదరాబాద్ లో యాపిల్ స్టోర్ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో తెలుసా. కూకట్‌పల్లిలోని లేక్‌షోర్- వైజంక్షన్ మాల్‌లో ఆపిల్ కూకట్‌పల్లి పేరుతో ఈ స్టోర్ ఓపెన్ చేయనున్నారు. డిసెంబర్ 10న ఈ స్టోర్ ను ప్రారంభించనున్నట్లు యాపిల్ ప్రకటించింది. ఇండియాలో ముంబై, ఢిల్లీ-ఎన్ సీఆర్, బెంగళూరు, పూణే నగరాల్లో యాపిల్ రిటైల్ స్టోర్లు ఉన్నాయి. ఫిజికల్ స్టోర్లు, ఆన్‌లైన్ ఛానెల్స్ ద్వారా కస్టమర్లతో సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని యాపిల్ తెలిపింది ప్రారంభోత్సవానికి ముందు హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించేలా డిజిటల్ కంటెంట్‌ను కంపెనీ విడుదల చేసింది. ఇందులో ప్రత్యేక వాల్ పేపర్లు, స్టిక్కర్లు, మ్యూజిక్ ప్లే లిస్ట్ ఉన్నాయి. డిసెంబర్ 10న సాయంత్రం 5 గంటలకు ఆపిల్ కూకట్‌పల్లి స్టోర్‌ను వినియోగదారుల కోసం తెరుస్తారని కంపెనీ ప్రకటించింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

అమెరికా కల కరిగిపోతుందా షాకింగ్ నిర్ణయం!



అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం వీసాలపై కఠినమైన ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ ఐటీ ఉద్యోగుల అమెరికా కల నెమ్మదిగా కరిగిపోతోంది. ఈ కారణంగా, ఐటీ కంపెనీలు కూడా వీసాలకు దరఖాస్తు చేసి ఉద్యోగులను అమెరికాకు పంపడాన్ని తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగా, ప్రముఖ టెక్ దిగ్గజం తన అతిపెద్ద వ్యాపార విభాగమైన ' కన్సల్టింగ్'లో వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌ను నిలిపివేయాలని సంచలన నిర్ణయం తీసుకుంది. దీంతో, ప్రస్తుతం వీసాపై కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు వేరే దేశానికి బదిలీ అవ్వడమో లేదా కంపెనీని విడిచిపెట్టి వెళ్లడమో చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం అమెరికా టెక్ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది భారతీయ ఐటీ ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టింది. తన కన్సల్టింగ్ విభాగంలోని చాలా పోస్టులకు వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌ను ఆపేస్తున్నందున, ప్రభావితమైన ఉద్యోగులు 2026 చివరి నాటికి అమెరికా బయటి నుంచి పనిచేయడమో లేదా ఉద్యోగం మానేయడమో చేయాలని స్పష్టంగా ప్రకటించింది. ఏఐ ప్రభావం ఐటీ ఉద్యోగాలు, ఫ్రెషర్లకు భారీ దెబ్బ! వీసా హోల్డర్లు, గ్రీన్ కార్డ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది పిడుగులాంటి వార్త. ఎందుకంటే భారత్‌తో సహా అనేక దేశాలకు చెందిన నిపుణులు తమ వర్క్ వీసా, అమెరికా శాశ్వత నివాస దరఖాస్తుల కోసం కంపెనీ స్పాన్సర్‌షిప్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు అదే నిలిచిపోవడంతో, వారు దేశం విడిచి వెళ్లడం తప్ప మరో మార్గం లేదని తెలుస్తోంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి తన వీసా ఉద్యోగులకు కేవలం 4 వారాల గడువు మాత్రమే ఇచ్చింది. ఉద్యోగులు వేరే దేశాలకు వెళ్లి వీలో పని కొనసాగించవచ్చు. ఒకవేళ ఉద్యోగం వదిలేయాలని నిర్ణయించుకుంటే, వారికి మూడు నెలల జీతాన్ని పరిహారంగా అందిస్తామని, డిసెంబర్ 31 వారి చివరి పనిదినం అవుతుందని ప్రకటించింది. ఏఐ దెబ్బ: ఐటీ షేర్లు కుప్పకూలాయి, మీ ఉద్యోగం సేఫేనా మారుతున్న వ్యాపార అవసరాలు, అమెరికా ప్రభుత్వ వీసా నిబంధనలే ఈ ఆకస్మిక నిర్ణయం తీసుకోవడానికి కారణమని తెలుస్తోంది. అయితే, వీలోని అన్ని వ్యాపార విభాగాల్లో వీసా స్పాన్సర్‌షిప్‌ను నిలిపివేయడం లేదు; ఈ నిర్ణయం కేవలం కన్సల్టింగ్ విభాగంలోని చాలా పోస్టులకు మాత్రమే వర్తిస్తుంది. వీలో కొనసాగాలనుకునే ఉద్యోగులకు వేరే దేశానికి మారడం ఒక ఆప్షన్‌గా ఉంది. ఈ బదిలీలలో భారత్ ఒక ముఖ్యమైన కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే, 'రెస్ట్ ఆఫ్ వరల్డ్' నివేదిక ప్రకారం, జాబ్ పోర్టల్‌లో ప్రస్తుతం భారతదేశంలో 1125 ఖాళీలు ఉన్నట్లు తెలిసింది. కాబట్టి, అమెరికా బయట xదీవీలో తమ ఉద్యోగాన్ని కొనసాగించాలనుకునే కొంతమంది ఉద్యోగులకు ఈ ఖాళీలు అవకాశాలు కల్పించవచ్చు. అయితే, ప్రభావితమైన ఉద్యోగులలో ఎంతమందికి విదేశీ పోస్టులు కేటాయిస్తారో, ఆ ఉద్యోగాలు వారి ప్రస్తుత హోదా, జీతానికి సమానంగా ఉంటాయో లేదో కంపెనీ స్పష్టం చేయలేదు. అమెరికాలో స్థిరపడాలనే కలతో ఎ-1దీ వీసాపై వెళ్లిన ఎంతో మంది విదేశీ నిపుణులకు ఈ ప్రకటన పెద్ద సవాలుగా మారింది.



'ఖైదీ' కథ మొదట నా దగ్గరకే వచ్చింది

కోలీవుడ్ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి తన కెరీర్‌లో వదులుకున్న ఓ బ్లాక్‌బస్టర్ చిత్రం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కార్తి హీరోగా వచ్చి సంచలన విజయం సాధించిన 'ఖైదీ' సినిమా కథ మొదట తన వద్దకే వచ్చిందని విజయ్ సేతుపతి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చలు కూడా జరిగాయని, అయితే కొన్ని కారణాల వల్ల అది చివరికి ఖరారు కాలేదని తెలిపారు. ఆ సమయంలో హీరో కార్తి స్వయంగా తనకు ఫోన్ చేసిన విషయాన్ని విజయ్ సేతుపతి గుర్తుచేసుకున్నారు. "కార్తి నాకు ఫోన్ చేసి, 'యోవ్ వీఎస్, నేను ఈ సినిమా చేస్తానయ్యా' అని ఎంతో ఆప్యాయంగా అడిగారు. అందుకు నేను కూడా అంతే సంతోషంతో 'చాలా బాగా చేయండి సర్' అని చెప్పాను" అంటూ ఆనాటి సంభాషణను వివరించారు. ఆ సినిమా తన చేజారిపోయినందుకు తనకు ఎలాంటి బాధ గానీ, విచారం గానీ లేదని ఆయన స్పష్టం చేశారు. దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తనకు ఎంతో కాలంగా తెలుసని, అతను తనకు సొంత సోదరుడి లాంటివాడని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. అలాగే హీరో కార్తి పట్ల తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. 'ఖైదీ' కథ విన్నప్పుడే అది కచ్చితంగా భారీ విజయం సాధిస్తుందని తనకు అర్థమైందని, తమిళంతో పాటు తెలుగులో కూడా ఈ చిత్రం అద్భుతంగా ఆడుతుందని తాను ముందే చిత్రబృందంతో చెప్పానని తెలిపారు. అది ఒక అద్భుతమైన, మంచి సినిమా అని కొనియాడుతూ, అలాంటి మరో మంచి సినిమాను తాను కోల్పోయానని ఎప్పుడూ భావించలేదని విజయ్ సేతుపతి తన హుందాతనాన్ని చాటుకున్నారు.



క్రేజీ కాంబినేషన్.. మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు రామ్ అబ్బరాజుతో నితిన్ కొత్త సినిమా!

యంగ్ హీరో నితిన్ తన తదుపరి సినిమాల విషయంలో ఆసక్తికరమైన లైనప్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం నాని సమర్పణలో వస్తున్న 'అలియాస్ రుక్మిణి' చిత్రంతో డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న నితిన్, ఆ తర్వాత మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో, వినోదాత్మక చిత్రాల దర్శకుడు రామ్ అబ్బరాజు డైరెక్షన్‌లో నితిన్ ఓ సినిమా చేయనున్నట్లు తాజా సమాచారం. గతంలో 'రాబిన్‌హుడ్' చిత్రం కోసం మైత్రీ మూవీ మేకర్స్‌తో పనిచేసిన నితిన్, ఇప్పుడు మరోసారి అదే సంస్థతో చేతులు కలపనున్నారు. 'సామజవరగమన', 'నారి నారి నడుమ మురారి' వంటి విజయవంతమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రామ్ అబ్బరాజు, నితిన్ కోసం ఓ చక్కటి ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కంటెంట్ ప్రాధాన్యత ఉన్న కథల వైపు అడుగులు వేస్తున్న నితిన్‌కు, రామ్ అబ్బరాజు మార్క్ వినోదం బాగా కలిసొస్తుందని అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం దర్శకుడు రామ్ అబ్బరాజు, శ్రీవిష్ణు హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'ఫ్యామిలీ ప్యాక్' (ఖీఘఎఱశ్రీఎ ౨ఘఎఎ) చిత్ర పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. సంక్రాంతికి 'ఫ్యామిలీ ప్యాక్' విడుదలైన వెంటనే రామ్ అబ్బరాజు ఫ్రీ కానుండటంతో, వచ్చే ఏడాది ప్రారంభంలో నితిన్ -- రామ్ అబ్బరాజు -- మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో రానున్న ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.



నాగచైతన్య 'వృషకర్మ' ట్రైలర్ వచ్చేసింది.. డిసెంబర్ 4న థియేటర్లలోకి,అంచనాలు పెంచుతున్న చైతూ కొత్త సినిమా!

అక్కినేని యువ హీరో నాగచైతన్య వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న తాజా ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషకర్మ'పై ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి అంచనాలు నెలకొన్నాయి. విభిన్నమైన కథాంశాలతో సినిమాలు తెరకెక్కించే దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. దీంతో సోషల్ మీడియాలో 'వృషకర్మ' గురించి చర్చ మొదలైంది. ఈ సినిమాలో నాగచైతన్యకు జోడీగా అందాల భామ మీనాక్షి చౌదరి నటిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్ తొలిసారిగా తెరపై కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతంలో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నాగచైతన్య ఈ సినిమాలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.ఇక ఈ చిత్రానికి కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన తెరకెక్కించిన విభిన్నమైన చిత్రాల నేపథ్యంలో 'వృషకర్మ'పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'వృషకర్మ' నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాట ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. సినిమా నేపథ్యం, నాగచైతన్య లుక్, మేకింగ్ స్టైల్‌పై సినీ అభిమానులు చర్చించుకుంటున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. ట్రైలర్ విడుదల నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరిన్ని విశేషాలు, కథలోని ఆసక్తికర అంశాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా నాగచైతన్య ఈసారి ఎలాంటి కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. 'వృషకర్మ' చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభించిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది.



చీరకట్టులోనూ గ్లామర్ డోస్ పెంచిన మీనాక్షి.. అదిరిపోయే ఫొటోలు!

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040